
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
16
శనివారం 6 జనవరి 2018





కోటిలింగాలకు కొత్త శోభ


» నేడు బోటింగ్ ప్రారంభం » పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి అవకాశం



- » కొత్తగా రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థ ఏర్పాటు
- » త్వరలో ఫొటోలతో కూడిన ఓటరు జాబితాలు సిద్ధం
- » సంఘాల పునర్వ్యవస్థీకరణకు నోటిఫికేషన్ జారీ

సహకార ఎన్నికలు

మరింత దూరం



సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.. ప్రభుత్వం రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థను ఏర్పాటు చేసింది.. ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించాలని ఆదేశాలు జారీ చేసింది.. జిల్లాల విభజనతోపాటు కొత్తగా ఏర్పడిన మండలాలతో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాల్లోని గ్రామాలు కూడా వివిధ జిల్లాల్లోకి వెళ్లాయి. ఈ మార్పులను పరిగణనలోకి తీసుకుని కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతమున్న సహకార సంఘాలను విభజించి జిల్లాల వారీగా ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే చాలా సమయం పడుతుంది.. దీంతో ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగే అవకాశం ఉంది..

✍ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

7లో





వనరుల దోపిడీపై

పోరాడుతాం..

- » త్వరలో ప్రాజెక్టుల సందర్శన, ప్రజా సదస్సులు
- » సాగు, తాగునీరు స్థానిక అవసరాలు తీరిన మీదటే ఇతర ప్రాంతాలకు...
- » టీఆర్ఎస్ పాలనలో అతిపెద్ద కుంభకోణం 'ఇసుక దందా'
- » డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం
- » ఆంధ్రజ్యోతి' కథనాలకు అభినందనలు

7లో

◆ కరీంనగర్ అర్బన్

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



- ● కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..
- ● కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్ కుమార్

◆ కరీంనగర్ క్రైం

3లో

నేడు మిషన్ భగీరథపై సమీక్ష



హాజరుకానున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఈటల రాజేందర్

◆ తిమ్మాపూర్

13లో

అధికారుల నిర్లక్ష్యం...

అభివృద్ధి పనులకు ఆటంకం

- » రెండు వర్గాలుగా చీలిన కాంట్రాక్టర్లు
- » మొదటి విడతకే మోక్షం లేదు... » రెండో విడత పనులు జరిగేదెన్నడో...
- » బల్దియాలో 'ఎల్ఆర్ఎస్' లొల్లి

13లో

◆ కరీంనగర్ టౌన్



నగరపాలక సంస్థ కార్యాలయం



వ్యాసాలు రాస్తున్న వాసరవేణి

మానేరు తీరాన విరబూసిన
సాహితీ కుసుమం

» వాసరవేణికి.. బా(వా)సరవాణి కటాక్షం

» బాలసాహిత్యంలో పర్శరాంకు డాక్టరేట్ » నూటాయాభైకి పైగా వ్యాసాలు

ఎల్లారెడ్డిపేట,జనవరి 5 : మానేరు తీరాన్ని ఆనుకొని ఉన్న సింగారం గ్రామంలో ఓ సాహితీ కుసుమం విరబూసింది. అతనిది కులవృత్తియైన మట్టి కుండలు చేసే నిరుపేద కుటుంబం.. చిరుప్రాయం నుంచే కష్టాలను దిగమింగుకొని, పెద్ద చదువులతో పేదరికాన్ని ఆయన జయించాడు. వాసర వాగ్దేవి ఆశీర్వాదంతో పర్శరాం కవిగా మారి పట్టుదలతో చదువుకొని తెలుగులో బాలసాహిత్యంలో స్నాతకోత్తర పట్టబద్రుడిగా నిలిచాడు. సుమారు 150కి పైగా వ్యాసాలు రాసి నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ఎల్లారెడ్డిపేట మండలంలోని మానేరు నది ఒడ్డున కల సింగారం గ్రామానికి చెందిన వాసరవేని లక్ష్మి, నర్సయ్య దంపతులకు పర్శరాం 1978లో జన్మించారు.అనేక కష్టాలు పడుతూ బాల్యం నుంచే ధృడసంకల్పంతో ఎంఏ తెలుగు, నెట్ అర్హత సాధించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పరిశోధనా వ్యాసాలు రాయడంతోపాటు, సాహిత్య రచన చేస్తూ బాల సాహిత్యంలోనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించాడు. ప్రస్తుతం ఇతను సిరిసిల్ల బాలుర జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు.

బాలసాహిత్యంపై మక్కువ పెంచుకుని మాతృభాషలో రచనలు చేస్తున్నాడు. ఇతని పుస్తకాలను నందిని సిదారెడ్డి, మంత్రి కేటీఆర్, దివంగత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సినారె, ఆచార్య గోపీ చేతుల మీదుగా ఆవిష్కరణకు నోచుకున్నాయి.



వాసరవేణి రచనలు

పర్శరామ్ రచనలు



- చుక్ చుక్ రైలు
- చల్ చల్ గుర్రం
- చిర్రగోనే
- మట్టిలో మాణిక్యం ● చైతన్య మూర్తి
- తెలంగాణ వ్యవహారిక భాషాపదాలు
- ఈ దశాబ్ది 2001-2010బాలసాహిత్యం -ఒక పరిశీలన
- ఓ స్వార్థ రాజకీయ నాయకుళ్లారా..
- గొర్రెపిల్ల, చెరువులే ఊర్లకు సింగారం - బంగారం ● ముసలవ్వ బతికింది

ఇలా 150కి పైగా వ్యాసాలు రాశారు..
మరికొన్ని సైతం ఆర్థిక స్థోమత లేక అముద్రితంగా ఉన్నాయి.

మాతృభాషకోసం కృషి...

తెలుగు భాషా వికాసం కోసం, రక్షణ కోసం నిరంతరం రచనలు చేస్తూ సమావేశాలు నిర్వహించి కృషిచేస్తున్నారు. 150కి పైగావ్యాసాలు రాయడం గమనార్హం..తెలుగు భాషను పరిరక్షించడానికి ఈయన అనేక పాఠశాలలు తిరిగి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో తెలుగుపై అవగాహన కల్పించారు. తెలంగాణ వివేక రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి నూతనంగా కవిత్వాలు రాసేకవులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాడు. ప్రస్తుతం తెలంగాణ బాలసాహిత్య పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా కొనసాగడం తోపాటు,నేటి రాజన్న జిల్లా రచయితల సంఘం నిర్వాహక కార్యదర్శిగా ఉన్నాడు.

తెలుగు భాషను, జాతీయ, అంతర్జాతీయంగా గుర్తించాలి..

» డాక్టర్ వాసరవేణి పర్శరాం, బాలసాహితీ వేత్త



తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది, దీనిని జాతీయ, అంతర్జాతీయ భాషగా గుర్తించాలి. ఇతర భాషల్లోని సాహిత్యం తెలుగులోనికి, తెలుగునుంచి ఇతర భాషల్లోకి అనువాదం చేయడానికి కృషిచేయాల్సిన అవ సరం ఉంది. తెలుగు భాషపై ఉన్న అపో హలుతొలగించి, గొప్పదనాన్ని చాటాలి. భాషను పరిరక్షించాలంటే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్రీడా కుసుమాలు

» జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటుతున్న చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



హుజూరాబాద్ రూరల్, జనవరి 5: ఆట ఏదైనా మేమే విజేతలమంటున్నారు చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. ఏ రంగంలోనైనా బరిలోకి దిగితే తమకు ఏవరూ సాటి లేరంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియం చదువుతున్న విద్యార్థులు చదువుల్లోనూ రాణిస్తూ ఆటల్లో కూడా తమ ప్రతిభను చాటుతున్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు పాఠశాల ఉపాధ్యాయులు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ లో విద్యార్థులకు మెళకువలను నేర్పుతూ సుశిక్షుతులుగా తయారు చేస్తున్నారు.

2017-18 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ముగ్గురు విద్యార్థులు, రాష్ట్ర స్థాయిలో ఆరుగురు విద్యార్థులు, జిల్లా స్థాయిలో ఆరవై మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో జరిగిన మహారాష్ట్రలోని భోపాల్‌లో జరిగిన రేస్‌వాక్ పోటీల్లో పాఠశాలకు చెందిన గుండే పూజిత, పుణెలో జరిగిన డిస్కస్ త్రో విభాగంలో నందూరి శ్రావణి, ఇదే విభాగంలో వైజాగ్‌లో జరిగిన పోటీల్లో పొడాల ప్రవీణ్ ప్రథమ బహుమతులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో నర్సంపేట, నల్గొండలో జరిగిన అండర్-14 కబడ్డీ పోటీలలో కుండే సౌమ్య, శనిగరం వైష్ణవి, ఈదునూరి పల్లవి, మెదక్, సూర్యాపేట, హైద్రాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలో జరిగిన పరుగు పందెం పోటీల్లో నేరెళ్ల ప్రవల్లిక, ఎండీ సమీరా, నోముల గోపిచంద్ ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు.



సాధించిన పతకాలతో విద్యార్థులు

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే జాతీయ స్థాయికి..

» గుండె పూజిత, విద్యార్థిని, చెల్పూర్



గురువుల, తల్లిందండ్రుల ప్రోత్సాహంతోనే జాతీయ స్థాయిలో జరిగిన రేస్‌వాక్ పోటీలో మెడల్స్ సాధించాను. చిన్ననాటి నుంచే క్రీడలపై ఉన్న ఆసక్తి నన్ను విజేతగా నిలిచేలా చేసింది. ప్రొత్సాహిస్తే మరిన్ని మెడల్స్ సాధిస్తాను.

అథ్లెటిక్స్‌లో మరింత ప్రతిభ చూపుతా..

» నండూరి శ్రావణి, విద్యార్థిని, చెల్పూర్



చదువుతో పాటు అథ్లెటిక్స్‌పై మక్కువ పెంచుకున్నా.. వ్యా యమ ఉపాధ్యాయుడి సూచనలు, సలహాలతో డిస్కస్ త్రోలో జాతీయ స్థాయి విజేతగా నిలిచా. గ్రామీణ స్థాయిలో ఉన్న మా పాఠశాలలో క్రీడ విభాగాల్లో నాతోటి విద్యార్థులు విజేతలుగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అథ్లెటిక్స్‌లో మరింత ప్రతిభ చూపుతా.

పట్టుదలతోనే రాణిస్తున్నారు..

» కౌడగాని శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు



విద్యార్థులు పట్టుదలతో సాధన చేసి జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు గుర్తింపు తెస్తున్నారు. అన్ని విభాగాల్లో నిత్యం శిక్షణ ఇస్తున్నాం. పాఠశాలలో ఉన్న అరకొరగా ఉన్న క్రీడా సామగ్రితోనే శిక్షణ పొందుతున్నారు.పోటీలకు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులకు చార్జీలు చెల్లించడం లేదు.

ప్రైవేట్ పాఠశాల ఎదుట విద్యార్థి నాయకుల ధర్నా

- నాలుగు గంటల పాటు నిరసన
- స్పందించకపోవడంతో పోలీసులకు విద్యార్థి తండ్రి ఫిర్యాదు

జమ్మికుంట, జనవరి 5: పదో తరగతి విద్యార్థి శివప్రసాద్ ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటానికి ముమ్మాటికి యాజమాన్యం వేధింపులే కారణమని పట్టణంలోని లోటస్ పాండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదుట విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా విద్యార్థి సంఘాల నాయకులు స్కూల్ ఎదుట బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సుమారు నాలుగు గంటల పాటు నిరసన కొనసాగించారు. యాజమాన్యం బయటికి వచ్చి క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎంతకు బయటికి రాకపోవడంతో కోపోద్రిక్తులైన విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలోకి వెళ్లేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ శివప్రసాద్ స్కూల్‌కు సరిగ్గా వచ్చేవాడు కాదని యాజమాన్యం చెప్పడం బాధాకరమన్నారు. హాస్టల్లో ఎలుకల మందు తాగాల్సిన అవసరం తమ కుమారుడికి ఏం వచ్చిందన్నారు. తమది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామమని, అక్కడ ఎలుకల మందు తాగి ఉదయం బయల్దేరి వస్తే సాయంత్రం వరకు ఎలా బతుకుతాడన్నారు. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు యాజమాన్యం కట్టుకథలు అల్లుతుందన్నారు. అందరి ముందు అవమానించడం వల్లే ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని, ఆసుపత్రిలో యాజమాన్యమే చేర్పించిందని, ఆతర్వాత ఇంట్లో వారికి కూడా చెప్పవద్దంటూ తమ కుమారుడిని బెదిరించారని ఆరోపించారు. తమ కుమారుడికి ఏమైనా జరిగితే యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. స్కూల్ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ, ఎంఎస్ఎఫ్-టీఎస్, ఎన్ ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, టీఎన్ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

● స్కూల్‌పై చర్యలు తీసుకుంటాం...

స్కూల్ యాజమాన్యం వేధింపులే విద్యార్థి ఆత్మహత్యా యత్నానికి కారణం అని తేలితే చర్యలు తప్పవని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. హాజరు శాతం రిజిస్టార్, రికార్డులు పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

ఆత్మహత్యాయత్నంతో సంబంధం లేదు

- డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు, స్కూల్ ఛైర్మన్

విద్యార్థి శివప్రసాద్ స్కూల్‌కు సరిగ్గారాకపోయేవాడని ఛైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు. రెండు నెలలు స్కూల్‌కు రాలేదని, డిసెంబర్ 4వ తేదీన తల్లిదండ్రులను వెంట పెట్టుకొని వచ్చాడని, శివప్రసాద్ ఎలుకల మందు ఎక్కడ తాగాడో కూడా తమకు తెలియదన్నారు. అస్వస్థతకు గురైతే ఆసుపత్రిలో చేర్పించామన్నారు. విద్యార్థి సంఘాలు తమను టార్గెట్ చేస్తున్నాయన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై దుష్ప్రచారం మానుకోవాలి

● ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌రావు

మానకొండూర్, జనవరి 5: ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయనే దుష్ప్రచారాన్ని మానుకోవాలని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు హితువు పిలికారు. మానకొండూర్‌లోని వివేకానందా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ తిరుపతి రావు కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫీజులు పెంచుకోవడం సబబేనని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎన్నో ఇబ్బందులు పడుతూ నాణ్యమైన విద్యనందిస్తూన్నాయని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేటు పాఠవాలల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి, హుజురాబాద్ అధ్యక్షులు ఉనుగు మహిపాల్‌రెడ్డి, రంగు శ్రీనివాస్, ఆడెపు రవీందర్, కలకుంట్ల వేణు, వేముల హుస్సేన్, నందగిరి రమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్ కుమార్

కరీంనగర్ క్రైం, జనవరి 5 : సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్‌కుమార్ అన్నారు. దర్యాప్తుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే కేసులు త్వరితగతిన పరిష్కారం అవుతూ నేరస్థులు శిక్షింపబడుతారని తెలిపారు. కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్‌కుమార్ డీఐజీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కమిషనరేట్‌లోని పోలీసు అధికారులతో సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ . మారుతున్న కాలానికనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

వివిధ రకాల ప్రమాదాలు జరిగిన సందర్భాలలో సంఘటనా స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తూ కేసులను నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర డీజీపీ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు శ్రమిస్తున్నారని, కరీంనగర్ రేంజ్‌లోని పోలీసులు రాష్ట్రంలో రేంజ్‌ను నెంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి, అదనపు డీసీపీ(పరిపాలన) ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్(లా అండ్ ఆర్డర్), ఏసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, టి కృపాకర్, సీసీఆర్‌బీ ఎస్ఐ కనకయ్యతోపాటు కమిషనరేట్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైం,జనవరి 5 : పోలీస్ ఠాణాల నిర్వహణ, వాహనాల వినియోగంతో పాటు వివిధ విభాగాల నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్ రెడ్డి వివిధ రేంజ్‌లకు చెందిన డీఐజీలు, పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో పాటు పలువురు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. తెలంగాణ పోలీస్ యాప్ వినియోగం కోసం పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం కోసం జిల్లాకు ఒక నిపుణుడిని కేటాయించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్‌కుమార్, పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి, అడిషనల్ డీసీపీ(పరిపాలన) ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్(లా అండ్ ఆర్డర్), ఏసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, టి కృపాకర్, పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏవో యేసు రత్నం, సీపీఆర్‌బీ ఎస్ఐ కనకయ్యలతోపాటుగా కమిషనరేట్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.


డీజీపీ వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఐజీ ప్రమోద్‌కుమార్, సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి

లేక్‌పోలీసుల శ్రమదానం

కరీంనగర్ క్రైం, జనవరి 5 : తాము శాంతిభద్రతల పరిరక్షణ విధులకు పరిమితం కాదు... ప్రజాసేవలోనూ ముందుంటామని ఆదర్శంగా నిలుస్తున్నారు కరీంనగర్ లేకపోలీసులు. శుక్రవారం మానేరుబైపాస్ రోడ్డు గౌతమీనగర్ ప్రాంతంలో లేకపోలీసులు ఎస్ఐ రవి ఆధ్వర్యంలో మట్టిని తెప్పించి గోతులను పూడ్చివేశారు. ప్రజాసేవతో లేక్ పోలీసులు చేపట్టిన శ్రమదానంను కాలనీవాసులు అభినందించారు.



గోతులు పూడ్చుతున్న లేక్ పోలీసులు

సంక్షిప్తంగా...

తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్

టవర్‌సర్కిల్, జనవరి 5: తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఈ మేరకు తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జక్కొజు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి ఫయాజ్ అలీలు ఒకప్రకటనలో తెలిపారు.



రవీందర్

నేడు జిల్లాస్థాయి సాంస్కృతిక ఉత్సవం

గణేశ్‌నగర్, జనవరి 5: నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనారాయణ యువ సేవాసమితి సహకారంతో శనివారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని కళాభారతిలో జిల్లాస్థాయి సాంస్కృతిక ఉత్సవం నిర్వహించనున్నట్లు నెహ్రూయువ కేంద్రం సహాయకులు బి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో కళలపట్ల ఆసక్తిని పెంపొందించడం, సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడానికి ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొనే యువ కళాకారులు మధ్యాహ్నం 2 గంటలలోపు నెహ్రూ యువ కేంద్రంలో నమోదు చేసుకోవాలని, 15 నుంచి 29 సంవత్సరాల వయసు వారు మాత్రమే అర్హులని సూచించారు.

టీమాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

గణేశ్‌నగర్, జనవరి 5: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల టీమాస్ ఆధ్వర్యంలో నగరంలోని 5 జోన్లలో గల మంకమ్మతోట, రాంనగర్, శ్రీహరినగర్, విద్యానగర్‌లలో టీమాస్ ఆధ్వర్యంలో ఇంటింటి శుక్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా టీమాస్ జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు బీమాసాహెబ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పీజీ, డిగ్రీలు చదివి ఖాళీగా ఉన్న యువత ఎక్కువగా ఉందన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థిని శ్రీహన్షకు అరుదైన గౌరవం

కరీంనగర్ టౌన్, జనవరి 5: అల్ఫోర్స్ ఇటెక్నో ఏసీ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదవుతున్న బి శ్రీహన్షుకు అరుదైన గౌరవం లభించింది. కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థిని అభినందన సభకు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీహన్షుకు జపాన్‌లో జరిగే సాంకేతిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా జానపట్ల స్వామి

కొత్తపల్లి, జనవరి5: బీజేపి జిల్లా అధికార ప్రతినిధిగా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామానికి చెందిన జానపట్ల స్వామిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ ఉత్తర్వులు జారి చేశారు. ఆయన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



స్వామి

పారిశుధ్యంపై పట్టింపేది..?

ప్రాబ్లం జోన్

» కోతిరాంపూర్‌లో అధ్వానంగా డ్రైనేజీలు » అనారోగ్యంతో స్థానికుల భయాందోళన

కోతిరాంపూర్ 26వ డివిజన్‌లోని పలు కాలనీల్లో పారిశుధ్యలోపించింది. డ్రైనేజీలు అధ్వానంగా మారడంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గణేశ్‌నగర్, జనవరి 4: కోతిరాంపూర్ 26వ డివిజన్‌లో డ్రైనేజీలు అధ్వానంగా మారాయి. మురికి కుంటల్లో సిల్ట్ తీయకపోవడంతో పారిశుధ్యంలోపించింది. కాలనీకి ప్రతి రోజు బద్దిపోచమ్మ దేవాలయానికి భక్తులు వస్తుంటారు. అధికారులు కాలనీని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురికికుంటలు పందులకు నిలయంగా మారుతున్నాయి. అటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మట్టి రోడ్డు దుస్థితిని పట్టించుకునే వారు లేరని పేర్కొంటున్నారు. ఎన్నికలప్పుడు కాలనీకి వచ్చిన ప్రజాప్రతినిధులు రావడమే మరిచారని ఆరోపిస్తున్నారు. దోమల బెడదతో చాలా మంది రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. కాలనీలో పందుల బెడద, దోమలు నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు.



కోతిరాంపూర్‌లో డ్రైనేజీల దుస్థితి

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి...



స్వరూప, స్థానికురాలు

కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి. ఇంటి ఎదుటే మురికి కుంటలున్నాయి. ఎప్పుడు రోగాలు వస్తాయోనని భయంతో బతుకుతున్నాం. కాలనీలో డ్రైనేజీలు కట్టిస్తామని చెప్పిన అధికారులు, నాయకులు ఇప్పటికీ రాలే దు. ఇకనైనా చర్యలు తీసుకోవాలి.

పందులు, దోమల బెడద...



బి సాయి, స్థానికుడు

కాలనీ మురికి కుంటల్లో పందులు, దోమల అధికమైంది. అధికారులు కాలనీ సందర్శిస్తే స మస్యలు తెలుస్తాయి. డ్రైనేజీలో సిల్ట్ తీయకపోవడంతో చెత్త చెదారంతో నిండిపోతున్నా యి. దోమలు, పందుల నియంత్రణ చర్యలు చేపట్టాలి.

సంకటహర చతుర్థి పూజలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: స్థానిక పొన్నం కాంప్లెక్స్‌లో శుక్రవారం పొన్నం రాజేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతికి ఫలరస పంచామృతాభిషేకాలు, విశేషాలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ గురుస్వామి, పొన్నం శ్వేత రాజేశ్, స్థానికులు పాల్గొన్నారు.

నగునూర్ గ్రామంలో...

కరీంనగర్ రూరల్, జనవరి 5: మండలంలోని నగునూర్ గ్రామంలోని శృంగేరి జగద్గురు మహాసంస్థానం పరివార సమేత దుర్గాభవాని ఆలయంలో శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో సంకటహరచతుర్థి వేడుకలను నిర్వహించారు. వేదపండితులు పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని శ్రీలక్ష్మి గణపతికి ప్రత్యేకపూజలు నిర్వహించి ఫలపంచామృతఅభిషేకం నిర్వహించారు.

వీరన్న స్ఫూర్తితో బహుజన ప్రజాస్వామిక విప్లవం నిర్మిద్దాం

సుభాష్‌నగర్, జనవరి 5: మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన ప్రజాస్వామిక విప్లవం నిర్మిద్దామని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ(సీపీయూఎస్ఏ) జిల్లా కార్యదర్శి సి రమేశ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మారోజువీరన్న జయంతి సందర్భంగా నగరంలోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్, న్యూడెమోక్రసి నాయకులు పాముల కిషన్, తెలంగాణ దళితబహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, రాష్ట్ర ఎరుకల ప్రజాసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి లక్ష్మణ్, ఏఐఎస్‌బీ జిల్లా కార్యదర్శి అతికం రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకుడు దొంత రాజయ్య, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'ఎస్సీల వర్గీకరణ హామీ అమలుకు కృషిచేయాలి'

కరీంనగర్ టౌన్, జనవరి 5: బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని గతంలో ప్రధాన మంత్రి మోదీ ఇచ్చిన హామీ అమలు అయ్యేందుకు కృషిచేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) బీజేపీ నాయకులను కోరింది. ఈమేరకు శుక్రవారం నగరంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కళాబృందాలతో కలిసి ర్యాలీ నిర్వహించి, బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సుగుణాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు సాగర్, జిల్లా నాయకులు గోష్క శంకర్, ఎమ్మార్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు

కరీంనగర్ టౌన్, జనవరి 5: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సామర్థ్య పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు 8 మంది ప్రత్యేక అధికారులను నియమించగా దుర్శేడ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకాధికారి ఎం రాజయ్య పరీక్షను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల కనీస అభ్యసన స్థాయి తెలుసుకొనుటకు మూడో పక్షం ప్రత్యేక పరీక్షను నిర్వహించామని తెలిపారు. 3వ తరగతి నుంచి 9వ తరగదిచదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొనుటకు ఈ పరీక్ష దోహదపడుతుందన్నారు. ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సామర్థ్యాలపై పరీక్ష నిర్వహించారు.

ఆర్టీసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

టవర్‌సర్కిల్: కేంద్ర రవాణా చట్టంను రాజ్యసభలో అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసీలోని కార్మికసంఘాలు టీఎంయూ, ఇయూలు డిపోల ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఉదయం నుంచి కార్మికులు ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. వెంటనే ఆర్టీసీని నిర్వీర్యం చేసే కేంద్ర రవాణా చట్టం బిల్లును వెనక్కితీసుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

టీఎంయూ ఆధ్వర్యంలో...

టీఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కరీంనగర్ ఒకటి, రెండో డిపోల ఎదుట మధ్యాహ్న సమయంలో ధర్నాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ధర్నాలో టీఎంయూ జిల్లా కార్యదర్శి ఎంపి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రవాణా చట్టం(కొత్తది) ఆర్టీసీని నిర్వీర్యం చేసేలా ఉందని, రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి కెఎస్ రాజు, నాయకులు ఎస్ఆర్ రావు, జి సుచరిత, జి మనోహర్, రమేశ్, ఏవీఆర్ రెడ్డి, సాగర్, సుచిత్ర, మల్లిక్, రమాదేవి, కార్మికులు పాల్గొన్నారు.

ఇయూ ఆధ్వర్యంలో...

ఎంవీ యాక్ట్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఎంప్లాయీస్ యూనియన్(ఇయూ)డిపో కమిటీ ఆధ్వర్యంలో ఒకటవ డిపో ఎదుట మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఇయూ నాయకులు టిసీ శేఖట్, ఏ రజాక్, కె మోహన్, ఎంఆర్ రెడ్డి, జేఎల్ రెడ్డి, లక్ష్మయ్య, జగన్, టిటి రెడ్డి, కెఆర్ రెడ్డి, కనకయ్య, కాళిదాస్, చారీ, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

జోనల్ వర్క్‌షాప్‌లో....

రోడ్డు సేఫ్టీ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ కార్మికులు శుక్రవారం మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ నాన్ ఆపరేషన్ కార్యదర్శి మ్యాకల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ అధ్యక్ష, కార్యదర్శులు బి సురేష్, బోయిని లచ్చయ్య, ప్రాన్సిస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వి సురేందర్, కట్టయ్య, డి ప్రకాశ్, కృష్ణ, పోచయ్య, నాయకులు రవీందర్, ఉమాపతిరావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న టీఎంయూ కార్మికులు

పూర్వ విద్యార్థులను సన్మానించిన పాఠశాల యాజమాన్యం

హుజూరాబాద్, జనవరి 5: పట్టణంలోని వివేకావర్ధిని పాఠశాలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని అత్యున్నత స్థానం లో ఉన్న పూర్వ విద్యార్థులను కరస్పాండెం ట్ మాడిశెట్టి ప్రసాద్, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు. జార్ఖండ్ ఐఐటీలో కంప్యూటర్స్ పూర్తి చేసి బెంగుళూర్‌లో ఉద్యోగం చేస్తున్న నందికొండ శరత్‌చంద్ర, వారణాసిలో ఐఐటీ పూర్తిచేసి ఉద్యోగం చేస్తున్న మంచికట్ల వంశీకృష్ణ, వరంగల్ నిట్‌లో విద్యాభ్యా సం పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్న మతూరి హరీష్ కుమార్‌లను పాఠశాలలో సన్మానించి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడారు.

అరచేతిలో పట్టణ వివరాలు

- మెరుగైన సేవలకు హుజూరాబాద్ సిటిజన్ బడ్డీ యాప్
- ఫిర్యాదులు, సూచనలకు అవకాశం

హుజూరాబాద్ టౌన్, జనవరి 5: మీరు ఇంట్లోనే ఉండి ఆస్తి పన్ను చెల్లించాలనుకుంటున్నారా? ఇంటి ముందు చెత్త పేరుకు పోయిందా? నల్లానీరు రావట్లేదా? అయితే మీకు స్మార్ట్ ఫోన్ ఉండి నెట్ కనెక్షన్ ఉంటే ఫోన్ ద్వారానే ఫిర్యాదు చేయవచ్చు అది ఎలా అంటారా? పట్టణంలోని పలు సమస్యలు, నగర పంచాయతీ దృష్టికి తీసుకువచ్చేందుకు హుజూరాబాద్ నగర పంచాయతీ యాప్



పౌరసేవ యాప్

రూపొందించింది. దీనిని గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్లి హుజూరాబాద్ సిటీజన్ బడ్డీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్‌ను క్లిక్ చేస్తే స్ర్కీన్‌పై ఫిర్యాదులు, ప్రజాపతినిధుల, ఈ ప్రాంత అధికారుల వివరాలు, వారి కాంటాక్ట్ నెంబర్లు, ఆస్తి పన్ను చెల్లింపు, ప్రకటనలు, సిబ్బంది జాబితా, సలహాలు, సూచనలు, దరఖాస్తు పత్రాలు వంటి వివరాలు కనబడుతాయి. ఇందులో కావాల్సిన సమాచారాన్ని తీసుకోవచ్చు. సలహాలు, ఫిర్యాదులు చేయవచ్చు. ఉద్యోగ సమాచారాన్ని పొందవచ్చును. ఫిర్యాదుదారులు పేరు, మొబైల్ నెంబరు, వార్డు నెంబర్, వీధి పేరు నమోదు చేయాలి. ఫోటో తీసి అప్‌లోడ్ కూడా చేయవచ్చు. నగర పంచాయతీ వివరాలు, చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచారు.

● యాప్‌ను వినియోగిస్తే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మార్కులు

హుజూరాబాద్ నగర పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికైంది. ఈ యాప్‌ను పట్టణ ప్రజలు డౌన్‌లోడ్ చేసుకుంటే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హుజూరాబాద్‌కు మంచి మార్కులు పడే అవకాశం ఉంది. అధికారులు దీన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ యాప్‌ను మే, 2017లో రూపొందించగా ఇప్పటి వరకు 1000మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నట్లు సమాచారం. పట్టణంలో సుమారు 6783 కుటుంబాలుండగా, 35వేలకు పైగా జనాభా ఉంది. దీనిపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.

● యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

- వెల్దండి సమ్మయ్య, నగరపంచాయతీ కమిషనర్

నగర పంచాయతీ రూపొందించినా సిటిజన్ బడ్డీ యాప్‌ను పట్టణ ప్రజలు డౌన్‌లోడ్ చేసుకోవాలి. దీంతో మీ సమస్యలు, ఫిర్యాదులు నేరుగా పంపించవచ్చును. దీనిపై మేము తీసుకున్న చర్యలను అందులోనే తిరిగి సమాధానం ఇస్తాం. పట్టణాభివృద్ధికి దోహందచేస్తుంది.



కమిషనర్ సమ్మయ్య

బస్టాండ్‌లో చెత్త వేయకుండా ముగ్గులు

హుజూరాబాద్ టౌన్, జనవరి 5: ఎప్పుడూ చెత్త వేసే బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న ప్రదేశంలో చెత్త వేయకుండా పరిశుభ్ర పరిచి ఆ స్థలంలో శుక్రవారం అధికారుల ఆధ్వర్యంలో ముగ్గులు వేశారు. అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్‌ను ఎంపిక చేశారు. అతడికి సైకిల్ బహూకరించారు. నగరపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై మత పెద్దలు, పాలకవర్గంతో సమావేశం నిర్వహించారు. నేడు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నారు. నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, మత పెద్దలు, ఏఈ చంద్రమౌళి, సాంబరాజు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇల్లందకుంట, జనవరి 5: మండలంలోని మర్రివానిపల్లి గ్రామానికి చెందిన దుజాటి శంకర్‌రావు ఇల్లు ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో కాలి బూడిదైంది. స్థానికులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌రావు-లక్ష్మీ దంపతులు వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం బయటకు వెళ్లగా వారింట్లో సుమారు ఉదయం 10:45లకు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఇంట్లో నుంచి పొగలు రావడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు, జమ్మికుంట ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఇల్లు పెంకుటిళ్లు కావడంతో పూర్తిగా కాలి బూడిదైంది. వంట సామగ్రి, రూ.15వేల నగదు, రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపరు పూర్తిగా కాలిపోయాయని బాధితులు విలపించారు. ఎస్‌ఐ అనుమళ్ల నరేష్‌కుమార్, ఆర్‌ఐ రాజమధుకర్ చేరుకొని వివరాలను సేకరించారు. సుమారు రూ.1లక్ష వరకు ఆస్థి నష్టం సంభవించినట్లు ఆర్‌ఐ తెలిపారు. ఇల్లు దగ్ధం అవుతున్న సమయంలో మంటలు చెలరేగి పక్కన ఉన్న సంజీవ్ రైతు పశుగ్రాసం కాలిబూడిదైంది. సుమారు దాని విలువ రూ.20వేల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

పొన్నం ప్రభాకర్ పరామర్శ

వీణవంక, జనవరి 5: మండలంలోని నర్సింగాపూర్, రెడ్డిపల్లి, చల్లూరు గ్రామాలలో శుక్రవారం పలువురి కుటుంబాలను మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. నర్సింగాపూర్‌లో ఎంపీటీసీ గంగాడి సౌజన్య కుటుంబాన్ని, హోంగార్డు వైద్యుల సంపత్‌రెడ్డి కుటుంబాన్ని, బ్రహ్మణపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్ర భగవాన్‌రెడ్డి కుటుంబాన్ని, చల్లూరు, రెడ్డిపల్లిలో పలువురిని పరామర్శించారు. ఆయనతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు నల్లా కొండాల్‌రెడ్డి, నాయకులు మాధవరావు, సాహెబ్ హుస్సేన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు తోడ్పడాలి'

సైదాపూర్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర పరిశీలకులు ఎం ఉమామహేశ్వర్ అన్నారు. 5, 6 తేదీల్లో జరుగుతున్న విద్యార్థుల అభ్యసనాభివృద్ధి పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం ఆయన జిల్లా పరిశీలకులు ఏనుగు ప్రభాకర్, మండల విద్యాధికారి కేతిరి వెంకటనర్సింహరెడ్డితో కలిసి మండలంలో మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ వెన్నంపల్లి, సోమారం పీఎస్, వెన్నంపల్లి పీఎస్ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో వెన్నంపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఫర్హానా, సీఆర్పీలు సోయం రమేష్, బీస రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట, జనవరి 5: విద్యార్థుల బ్యాగుల బరువు తగ్గించాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు ఎన్ఎం స్వామి ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్, లక్ష్మన్నపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్‌తో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వం విద్యార్థులపై మానసిక ఒత్తిడి, పుస్తకాల బరువు తగ్గించాలని సీసీ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంగ స్థల కళాకారుడికి రాష్ట్ర స్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న సుధాకర్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, జనవరి 5: పౌరాణిక రంగస్థల రంగంలో ప్రతిభ కనబర్చిన జూపాకకు చెందిన కేతిరి సుధాకర్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి సావిత్రి భాయి పూలే అవార్డు లభించింది. సావిత్రి భాయి సంక్షేమ సంఘం హన్మకొండలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డికి అవార్డు ప్రదానం చేశారు.

వార్తలు

ఆర్టీసీ కార్మికుల ధర్నా

హుజూరాబాద్ టౌన్, జనవరి 5: కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే ఎంవీ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గేట్ ధర్నా నిర్వహించారు. ఉదయమే ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుంచి అమలు కావల్సిన పేస్కేల్‌ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పీఎల్ రావు, ఉపేందర్, టీఎస్ సింగ్, వి భద్రయ్య, ఎస్ కిశోర్, ఏకే స్వామి, టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

హుజూరాబాద్ రూరల్, జనవరి 5: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఫైర్ ఎస్ఐ అనంతారావు మండల పరిధిలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం వివరించారు. హెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ఎంఏ రషీద్, బాబు, సంపత్, శ్రీనివాస్, సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన

ఇల్లందకుంట, జనవరి 5: ప్రతి గ్రామానికి రక్షణ కవచంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని హుజూరాబాద్ ఏసీపీ తాళ్లపల్లి కృపాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిసేడులో గ్రామస్థుల సహకారంతో 8సీసీ కెమెరాలను ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ పుటేజీలను పరిశీలించారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ నారాయణ, ఎస్ఐ అనుమళ్ల నరేష్‌కుమార్, సర్పంచ్ బుర్ర రమేష్, ఎంపీటీసీ మురహరి సరస్వతి-శంకర్, లచ్చయ్య, మహిపాల్, శ్రీరాం, కుమార్ పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న వరినాట్లు



వరినాటు వేస్తున్న మహిళలు

- దాదాపు 2500 ఎకరాలలో సాగు

సైదాపూర్, జనవరి 3: యాసంగికి వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. రైతులు 25రోజుల ముందు నారు పోసి నాటు వేసేందుకు సిద్ధమయ్యారు. సైదాపూర్ మండలం కరువు మండలం కావడంతో ఇక్కడి రైతులు బావులు, బోర్లపైనే ఆధారపడి వరిపంట సాగు చేస్తుంటారు. యాసంగి చివరి దశలో నీరు అందుతుం దో లేదోననీ ముందస్తుగా వరినాట్లు ప్రారంభించారు. డిసెం బర్ చివరి వారం నుంచి వరినాట్లు వేసేవారు. కానీ ఈ సారి నవంబర్ మొదటి వారం నుంచే ప్రారంభించారు. పొలం పనులతో బిబీబిజీగా ఉంటున్నారు. మండలంలో దాదాపు 2500 ఎకరాలలో వరి సాగు చేసే అవకాశం ఉంది. వ్యవసాయాధికారులు పంటల బీమా చేసుకోవాలని, గ్రామాలలో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. నీటి వాడకం కూడా మెలకువలు నేర్పుతున్నారు. మండలంలో వరినాట్లు ఊపందుకోవడంతో కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఇతర మండలాల నుంచి కూలీలను తీసుకువచ్చి నాట్లు వేస్తున్నారు. దీంతో అదనపు భారం పడుతుంది. కూలీరేట్లు పెంచినట్లు రైతులు చెబుతున్నారు.

పైపులైన్ పగిలి వృథాగా పోతున్న నీరు

టవర్‌సర్కిల్,జనవరి5: నగరంలోని మంచిర్యాల చౌరస్తా నుంచి కోర్టుకు వెళ్లే ప్రధాన రహదారిపై ఇందిరానగర్ వెళ్లే మూలమలుపు వద్ద ప్రధాన పైప్‌లైన్ పగిలి మంచినీరు వృథాగా రోడ్డుపై వరదలా పారుతోంది. నీటి వృథాను అరికట్టాల్సిన సిబ్బంది పట్టించుకోకపోవడంపై పలువురు విమర్శలు కురిపిస్తున్నారు.


పైపులైన్ పగిలి వృథాగా పోతున్న నీరు

సంక్షిప్తంగా...

తెలంగాణ సినిమా.. దశదిశ పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, సినీ విమర్శకుడు వారాల ఆనంద్ రచించిన తెలంగాణ సినిమా దశ దిశ పుస్తకాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ప్రముఖ కవి వఝుల శివకుమార్, జీవీ రామకృష్ణారావు, ఉప్పుల బాలరాజు, వారాల అన్వేష్, ఫోక్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు కృపాదానం, జడ్పీటీసీ సిద్ధం వేణు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్

పారమితలో ముగ్గుల పోటీలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: మంకమ్మతోట పారమిత పాఠశాలలో సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థినులకు విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ప్రసాదరావు బహుమతులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సమన్వయకర్తలు స్వాతి, స్వప్న,ప్రిన్సిపాల్ శ్రీకర్ పాల్గొన్నారు.

అఖిల భారత యూనివర్సిటీల జిమ్నాస్టిక్స్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర యూనివర్సిటీలో ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు జరిగే అఖిల భారత అంతర యూనివర్సిటీల జిమ్నాస్టిక్స్ పోటీలకు స్థానిక మంకమ్మతోటలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని కేజియా పావని ఎంపికైంది. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన శాతవాహన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభచాటిన ఆమె అంతర యూనివర్సిటీ పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ జి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేజీయా పావనిని శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎం రమేశ్ రెడ్డి సిబ్బంది అభినందించారు.

నెట్ పరీక్షలో సంధ్య ప్రతిభ

గణేశ్‌నగర్, జనవరి 5: చింతకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రచయిత్రి వడ్డేపల్లి సంధ్య నేషనల్ ఎలిజిబులిటీ టెస్టులో ప్రతిభ కనబరిచారు. నవంబర్ 5న నిర్వహించిన పరీక్షలో తెలుగు విభాగంలో 53.71 శాతం ఫలితంతో జిల్లాలోనే ఉత్తమ స్థానాన్ని సాధించారు.

చెత్తబుట్టల పంపిణీ

కరీంనగర్ టౌన్, జనవరి 5: స్వచ్ఛ కరీంనగర్, స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా శుక్రవారం 49వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల భాగ్యలక్ష్మి హిందుపురికాలనీ, తదితర ప్రాంతాల్లో ప్రతిఇంటికి రెండు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు సతీశ్, హిందుపురికాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మూతపడిన విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు

» అద్దె చెల్లించలేని దుస్థితి » ఒక్కో కేంద్రంలో 5 డివిజన్ల ప్రజలు

గణేశ్‌నగర్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని నాలుగు చోట్ల బిల్లులు చెల్లింపు కేంద్రాలు మూసివేశారు. అద్దె చెల్లించలేని పరిస్థితిలో ఈ కేంద్రాలు మూసివేసినట్లు తెలిసింది. ఒక్కో కేంద్రంలో 5 డివిజన్ల ప్రజలు ఉండగా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులుపడుతున్నారు. బిల్లులు చెల్లింపు తేది చివరి తేది కావడంతో అయోమయం చెందుతున్నారు.

● విద్యుత్ బిల్లు చెల్లించే కేంద్రాలు

జిల్లా కేంద్రంలో 10 బిల్లులు చెల్లించు కేంద్రాలు ఉన్నాయి. కోర్టు ఎదురుగా బిల్లులు చెల్లించుకేంద్రం, ఇఆర్‌ఓ కార్యాలయం, విద్యానగర్‌లో, మంకమ్మతోట రాంనగర్ వాసర కాంప్లెక్స్‌లో, పొన్నం కాంప్లెక్స్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా, కమాన్ చౌరస్తాలో, వెంకటసాయి థియేటర్ దగ్గర, పాతబజార్ సురభి కాంప్లెక్స్‌లో, మమత థియేటర్ వెనుకభాగం, టౌన్ 4 కార్యాలయంలో, టవర్‌సర్కిల్ ప్రాంతంలో, మాంగళ్య షాపింగ్ కాంప్లెక్స్ పక్కన, టౌన్ పరిధిలో అంబేద్కర్‌నగర్, అశోక్ నగర్‌లోని బొమ్మవెంకన్న కాంప్లెక్స్.

● మూతపడిన కేంద్రాలు...

రాంనగర్ మంకమ్మతోట పరిధికి చెందిన వాసర కాంప్లెక్స్‌లోని కేంద్రం, పొన్నం కాంప్లెక్స్‌లో కేంద్రం, కమాన్ చౌరస్తాలో కేంద్రం, వెంకటసాయి థియేటర్ వద్ద గల కేంద్రాలు చెల్లింపు కేంద్రాలు మూతపడ్డాయి.

● అద్దె చెల్లించకనే ...

మంకమ్మతోట, కమాన్ చౌరస్తాలో విద్యుత్ బిల్లులు చెల్లింపు కేంద్రాలు కలెక్షన్ లక్షల్లో ఉంటుంది. అద్దె కట్టకపోవడంతో విద్యుత్ బిల్లులు చెల్లింపు కేంద్రాలు మూసి వేస్తున్నామని ఇంటి యజమానులు చెబున్నారు. లక్షల్లో వసూలు చేస్తున్న అద్దెలు కట్టకపోవడం విడ్డూరమని స్థానికులు సైతం ప్రశ్నిస్తున్నారు.




వాసర కాంప్లెక్స్, పొన్నం కాంప్లెక్స్‌లో మూతపడిన విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు

కేంద్రాలు ప్రారంభించాలి
పి నారాయణగౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో



విద్యుత్ బిల్లులు చెల్లింపు కేంద్రాలు వారం రోజులు మూసి ఉండడంతో తిరిగి వెళ్లిపోతున్నాం. అధికారులు ముందస్తుగా తెలియజేస్తే బిల్లులకు జరిమానాలు పడేటికావు. నిర్లక్ష్యానికి వేల మంది ఇబ్బందిపడుతున్నారు.

జరిమానాలు విధిస్తారా...
మల్లేశం, రిటైర్డ్ ఎస్టీవో



ప్రకటన ఇవ్వకుండా మూసివేయడమే కాకుండా బిల్లులకు జరిమానాలు విధించడం తగదు.. రాంనగర్ పద్మనగర్‌నుంచి వచ్చే బిల్లులు చెల్లించే వారి సంఖ్య ఎక్కువే. అధికారులు చర్యలు తీసుకోవాలి. మూసివేసిన కేంద్రాలు పునఃప్రారంభించాలి.

స్వచ్ఛసర్వేక్షణ్ కోసం మేయర్ విస్తృత పర్యటన

కరీంనగర్ టౌన్, జనవరి 5: నగరంలో స్వచ్ఛసర్వేక్షణ్ బృందం ఈ నెల 8వ తేదీన పర్యటించనున్నందున పోటీలో అత్యధిక మార్కులు సాధించేందుకు మేయర్ రవీందర్‌సింగ్, కమిషనర్ కె శశాంక విస్తృతంగా పర్యటిస్తూ పారిశుధ్య పనుల సంస్కరణలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ పలు డివిజన్లలో పర్యటించి చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను తనిఖీచేసి వెంటనే చెత్తను తొలగించాలని ఆదేశించారు. నాల్గవ డివిజన్‌లో చెడిపోయిన మున్సిపల్ పారిశుధ్య వాహనాలను వెంటనే తొలగించి స్క్రాప్‌కు విక్రయించాలని ఆదేశించారు. బృందం పర్యటించే వరకు నగరంలో ఎక్కడకూడా చెత్తా చెదారం రోడ్లపై కనబడకుండా చూడాలని ఆదేశించారు. చెడిపోయిన వాహనాలు మరమ్మతు చేస్తే పనిచేసే వీలుంటే వాటిని ఉంచాలని, పనిచేయని వాహనాలను స్క్రాప్‌కింద తొలగించాలని ఆదేశించారు. లేనిపక్షంలో వాహనాల కింద పెద్ద ఎత్తున చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ పందులు, దోమలకు ఆవాస కేంద్రాలుగా మారతాయన్నారు. 24వ డివిజన్‌లో మహిళా సంఘాల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రతి మహిళ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలన్నారు. అలాగే సర్వేక్షణ్ బృందం అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇచ్చి నగరాభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్ వెనుకభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన వర్మికంపోస్టు యార్డును ఆయన ప్రారంభించి బస్టాండ్‌లో వెలువడే పొడి చెత్తను వేరుచేసి తడిచెత్తను ఇందులోవేసి సేంద్రీయ ఎరువు తయారు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ గౌతమ్ రెడ్డి, మెప్మా పీడీ పవన్‌కుమార్, కార్పొరేటర్లు రూప్‌సింగ్, ఎడ్ల సరిత, నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వర్మికంపోస్టు యార్డును ప్రారంభించిన మేయర్ రవీందర్‌సింగ్

ఏంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌కు రూ.33 వేల జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 5 : కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఏంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై వాణిజ్యపన్నుల శాఖ అధికారులు 33,286 రూపాయల జరిమానాను విధించారని టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. రెండు రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ అధికారులు ఏంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై దాడి చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా షాపు నిర్వహించటంతోపాటు, ఇతర ప్రాతాల నుంచి స్టాక్‌ను బిల్లు లేకుండా తీసుకువచ్చినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా తూనికలు కొలతల శాఖ అధికారులు 25 వేల జరిమానాను విధించారు. బిల్లులు లేవని వెల్లడవటంతో వాణిజ్యపన్నులశాఖకు సమాచారం అందించగా స్టాక్ లెక్కించిన వాణిజ్యపన్నుల శాఖ అధికారులు జరిమానా విధించారు.

22 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 5 : మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో 22 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు శుక్రవారం తీర్పునిచ్చారు. ఇందులో ఐదుగురికి జైలుశిక్ష, జరిమాన విధించగా 17 మందికి జరిమానా విధించారు. గన్నేరువరంకు చెందిన రామంచ అమరేందర్‌రావుకు మూడు రోజులు, కరీంనగర్‌లోని వావిలాలపల్లికి చెందిన పొట్టపల్లి భిక్షపతి, రేకుర్తికి చెందిన గొల్లె శశికాంత్, మహబూబాబాద్‌కు చెందిన చావన్ దుర్గాప్రసాద్‌లకు రెండు రోజులు, వరంగల్ జిల్లా కొండపర్తికి చెందిన పిన్నింటి అమరేందర్ రెడ్డికి ఒకరోజు జైలుశిక్ష, జరిమానా విధించారు. మొత్తం 22 మంది మందుబాబులకు 48,300 రూపాయల జరిమానా విధించారు.

'సంపూర్ణ ఆరోగ్యానికి యోగా'

కరీంనగర్ స్పోర్ట్స్,, జనవరి 5: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా చక్కని సాధనమని, ప్రతి ఇంటికి యోగాను పరిచయం చేయాలని భారత స్వాభిమాన్ ట్రస్టు(పతాంజలి యోగా) అధ్యక్షుడు బీఎన్ రావు అన్నారు. శుక్రవారం భారత స్వాభిమాన్ ట్రస్టు అవతరణ దినోత్సవం సందర్భంగా సుమంగళి గార్డెన్‌లో యోగా టీం ఏర్పాటు చేసిన గాయత్రి యజ్ఞానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 8 సంవత్సరాల నుండి సుమంగళి గార్డెన్‌లో యోగా టీచర్ బూర్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించుట అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగా జిల్లా అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శిగా కొండా లక్ష్మణ్, సుమంగళి గార్డెన్ యోగా టీచర్ లక్ష్మీనారాయణ, యోగా శిక్షకులు శ్రీనివాస్, మెతుకు సత్యం, రిటైర్డ్ సీఈ ఎ సత్యనారాయణ, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణ, రవిచంద్ర, సత్యజిత్, సత్యం, కనకయ్య, సాధన, వరుణ్, రవి, వెంకన్న, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


గాయత్రి యజ్ఞం చేస్తున్న స్వాభిమాన్ ట్రస్టుసభ్యులు

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాల సేకరణ

మానకొండూర్, జనవరి 5 : మండలంలోని ముంజంపల్లి గ్రామంలో శుక్రవారం సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ముంజంపల్లి గ్రామస్థులతో సీఐ సమావేశం ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆవశ్యకత తను వివరించారు. స్పందించిన గ్రామస్థులు రూ. 30 వేలను సీఐకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందగిరి రవీంద్రాచారి, యాళ్ళ వెంకటరెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, బత్తిని నర్సయ్య, హెడ్‌కానిస్టేబుల్ మల్లేశం, గ్రామస్థులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు తడిసేది కష్టమే

» చెత్తా చెదారంతో ఉపకాల్వలు
» కొరవడిన అధికారుల పర్యవేక్షణ

మానకొండూర్, జనవరి 5: రబీలో రైతులకు సాగు నీరందించేందుకు రాష్ట్రప్రభుత్వం ఎస్సారెస్పీలోని నీటిని ఎల్‌ఎండీలోకి తరలించింది. ఎల్‌ఎండీలో ప్రస్తుతం 14 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఈనెల 3న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ దిగువ ఆయకట్టుకు నీటిని వదిలిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మానకొండూర్ మండలంలో డీబీఎం-2 నుంచి డీబీఎం-7 వరకు ఉపకాల్వల ద్వారా ప్రతిరోజు 2,200 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఏడు రోజుల పాటు వదిలి, 8 రోజుల పాటు నిలిపివేసే వారబందీ పథకం కింద ఏప్రిల్ మాసాంతానికి సాగు నీరందించడానికి ఏర్పాట్లు చేశారు. మూడు రోజులుగా కాకతీయ ఉపకాల్వల ద్వారా ఆయకట్టు పారేందుకు వదిలిన నీరు కాల్వలలో చెత్తా చెదారంతో పూర్తిగా నిండిపోయింది. కాల్వ పొడవునా రైతులు సాగుచేయని భూములు ఆనీటితో నిండిపోయి నీరు వృథాగా వెళ్లుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాల్వలలో పేరుకుపోయిన చెత్తా చెదారం బీడు భూములు నీటితో నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. చివరి ఆయకట్టు రైతులు తమ పొలాల్లోకి ఎప్పుడు నీరు చేరుతుందేమోనని ఎదురుచూస్తున్నారు. నీటిని పొదుపుగా వాడుకొని చివరికి అందడమే కాకుండా కాల్వలపై ఎప్పటికప్పుడుఅధికారుల పర్యవేక్షణ ఉండాలని సీఈ శంకర్ ఆదేశించినా కిందిస్థాయి అధికారులు మాత్రం అప్రమత్తంగా లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారి పోతుంది. ఇప్పటికైనా అధికారులు కాల్వలలోని చెత్తను తొలగించి, కాల్వలపై పర్యవేక్షణ చేయాలని మండల రైతులు కోరుతున్నారు.


చెత్తతో నిండిపోయిన డీబీఎం- 3 ఉపకాల్వ

పింఛన్ల కోసం వికలాంగుల ఇక్కట్లు

గన్నేరువరం, జనవరి 5: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన వికలాంగులు పింఛన్ డబ్బుల కోసం గురువారం గుండ్లపల్లి ఎస్‌బీఐ బ్యాంకు ముందు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జంగపల్లి, హన్మాజిపల్లి, గోపాల్ పూర్, గునుకుల కొండాపూర్ తదితర గ్రామాలకు గుండ్లపల్లి ఎస్‌బిఐ బ్యాంకు ఖాతాలు గలవు, ఈసారి నవంబర్‌నెల పింఛన్ డబ్బులు డిసెంబర్‌మాసం గడిచిన జనవరిలో బ్యాంకు ఖాతాలలో జమఅయ్యాయి. దీంతో వికలాంగులు రాజనీర్, హన్మవ్వలు కాళ్లులేకపోవడంతో బ్యాంకు ఆవరణలో ఇబ్బందులు పడుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గన్నేరువరం, జనవరి 5: పారువెల్లలో శుక్రవారం మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఇన్‌చార్జి గుర్రం కిరణ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశిబిరంలో రక్తపోటు, ఈసీజీ, మధుమేహం, పరీక్షలను ఉచితంగా చేశారు. వైద్య శిబిరంలో 200 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి ఈసీజీలో ఇబ్బంది ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు అలువాల కోటి, బోనగిరి తిరుపతి, నీలగిరి, ఆ దేవయ్య, బోడ బలరాంరెడ్డి, పీచు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ లింగంపెల్లి వనజ, శ్రీనివాస్, డాక్టర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.


పారువెల్లలో మ్యాక్స్ క్యూర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

'విశ్వబ్రాహ్మణులపై ప్రభుత్వం దృష్టి సారించాలి'

తిమ్మాపూర్, జనవరి 5: తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణ జాతి సంక్షేమం పట్ల ప్రభుత్వం దృష్టి సాధించి ఆదుకోవాలని వోపా జిల్లా అధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి కోరారు. శుక్రవారం మండలంలోని ఎల్‌ఎండీ కాలనీ వద్ద గల శ్రీబ్రహ్మంగారి ఆలయ ఆవరణలో జరిగిన మానకొండూర్‌నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తిమ్మాపూర్ జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ ముఖ్య అతిథిగా హాజరైనారు. నూతన కార్యవర్గంలో ఎన్నికైన వారు వోపా మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా మ్యాదారం రాజేశం, ఉపాధ్యక్షులుగా చిలుముల బాలనాగాచారి, వంగల చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా సుగుర్తి జగదీశ్వరాచారి, సంయుక్త కార్యదర్శిగా దుర్శేటి అంజనాచారి, సాంస్కృతిక కార్యదరిశగా రావుల సత్యనారాయణ, కోశాధికారిగా చిలుముల వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులుగా గజ్జల హరిహరాచారి, లీగల్ అడ్వేజర్‌గా బోనాల శ్యాంసుందర్, ఈసి మెంబర్లుగా పెద్ద ప్యాట రాజు, చిట్లమల్ల నరేంద్రచారి, వంగల ప్రభాకర్, అనంతోజు, అనిల్‌కుమార్, కొండపర్తి మురళి, మడపు వేణుమాధవ్, నందిగిరి, వెంకటేశంలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల విష్ణువర్దన్, డి లక్ష్మీనారాయణ, కె వీరబ్రహ్మం, హరిహరచారి, కనపర్తి రమేశ్, డి నర్సింహచారి, కనపర్తి ప్రకాశ్, డి శంకరయ్య, శ్రీనివాసచారి, ఎర్రోజు లక్ష్మన్ పాల్గొన్నారు.

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ సదస్సు

తిమ్మాపూర్, జనవరి 5: స్థానిక జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 3వ, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్టార్టప్ ఎకోసిస్టమ్-స్ట్రాటజీస్ టు డెవలప్ అనే అంశంపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ సదస్సులో పసిఫిక్ ఆసియా డిస్ట్రెవర్డ్ యూనివర్సిటీ హెడ్ ఆఫ్ బిజినెస్ స్టడీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ వెంకట్రావు దేవరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాపారం ప్రారంభించాలంటే ఎలాంటి ఆలోచనలు కావాలి, నిధులు ఎంత కావాలి, ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్ ఎలా ఉండాలి, ప్రాజెక్టు ప్రమోషన్ ఎలా చేయాలి అనే అంశాలపై వివరించారు.సమాజంలో ఉండే అసమానతలు తొలగి ఆర్థికంగా భారత్ పురోభివృద్ధి సాధిస్తుందని విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు.ఎరేజబుల్ అండ్ రీయుజబుల్ పేపర్, సెల్ఫ్ చార్జింగ్ బైక్స్, టరింగ్ యాప్, జీపీఎస్ సెన్సార్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ మొదలగు సరికొత్త స్టార్టప్ ఐడియాలతో విద్యార్థులు అలరించారు.ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె వెంకట్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీనారాయణరావు, ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నగదు బహుమతులను అందజేత

ఉద్యోగ నియామకాలు...

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించడానికి బహుళజాతి సంస్థలు రానున్నట్లు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. క్యాప్ జెమిని, వెస్ట్రా, ఆక్సిస్ గ్లోబల్ ఆటోమేషన్, మల్టీ ప్లేయర్ సొల్యూషన్స్ కంపెనీలు నియామకాలు జరిపేందుకు రానున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీనారాయణరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్‌బాబు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

మానకొండూర్, జనవరి 5 : మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్టుకు నిరసనగా మానకొండూర్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పొల్, కనుకుంట్ల రాములు, ఉపాధ్యక్షుడు నర్సయ్య, రొడ్డఅంజయ్య, గాలిపల్లి పోచయ్య, ఉన్నారు.

శంకరపట్నం:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేసినందుకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేసి, నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కొండ్ర రాజయ్య, భద్రయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్త

తిమ్మాపూర్, జనవరి 5: మండలంలోని పర్లపల్లి,మొగిలిపాలెం గ్రామాల్లో మొక్కజొన్న పరిశోధన స్థానం కరీంనగర్ నుంచి విడుదల చేసిన మొక్కజొన్నరకం, కరీంనగర్ మక్క 1-105 రోజుల పంట కాలం ఎండు తెగులు తట్టుకునే రకం మొక్కజొన్న పంట పొలాల్లో క్షేత్ర స్థాయిలో భారత మొక్కజొన్న పరిశోధన స్థానం, లుధియానా, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కెఎస్ హుడా, రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహరెడ్డి, డాక్టర్ బాషా పరిశీలించడం జరిగింది. వివిధ వాతావరణ పరిస్థితులలో ఈ మొక్కజొన్న పంటలు ఎలా తట్టుకుంటుందనే వాటిపై శాస్త్రవేత్తలు గమనించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంజులత, శాస్త్రవేత్తలు డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ శ్రీవాణికి పంట యాజమాన్య పద్ధతులను ప్రధాన శాస్త్రవేత్తలకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆస్రిన్, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

విజ్ఞానానికి నైపుణ్యాలు తోడైతేనే ఉజ్వల భవిష్యత్

» కళాశాల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి

తిమ్మాపూర్, జనవరి 5: విజ్ఞానానికి నైపుణ్యాలు తోడైతేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసానిలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఏర్పాటుచేసిన స్వాగత్-2018 ఉత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. చదువుకుంటున్న వయస్సులోనే అవసరమైన నైపుణ్యాలు, సంస్కరణలు నేర్చుకునేందుకు ఆసక్తి చూపాలని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సంక్షిప్తం...

మృతుల కుటుంబాలకు మాజీ ఎంపీ 'పొన్నం'పరామర్శ

శంకరపట్నం, జనవరి 5: మండలంలోని కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మచ్చయ్య, కుమారస్వామి కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వీరస్వామి తదితరులున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

శంకరపట్నం, జనవరి 5: మండలంలోని అంబాలపూర్ గ్రామంలో హుజూరాబాద్ నాగార్జున పాల డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల లచ్చమ్మ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయుడిని పరామర్శించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

చిగురుమామిడి, జనవరి 5: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో స్థానిక విలేకరి కొంకటబాలయ్య తండ్రి రాజయ్య మృతి చెందారు. ఈసందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నన్నెఅజయ్‌కుమార్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియచేశారు

ప్రాజెక్టుల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం

చిగురుమామిడి, జనవరి 5: రైతులకు సాగునీరు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల ఏర్పాటులో పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డిరాంగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని బొమ్మనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు అందెస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుడ్డెల లక్ష్మీనారాయణ, చట్ల కనుకరాజం, పాల కేంద్రం చైర్మన్ కోల సాయిలు, కానవేని రాజు, శ్రీనివాస్, సయ్యద్ షరీఫ్, సట్ల తిరుపతి, ఉల్లంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి రాగుల రవీందర్ ఉన్నారు.

అభివృద్ధి పనులపై క్యాలెండర్ ఆవిష్కరణ

గన్నేరువరం, జనవరి 5: మండలంలోని ఖాసింపేట గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ అలువాల జ్యోతి, వార్డు సభ్యులు దుర్గయ్య,కనకవ్వ, రాధ,లచ్చయ్య, ఐలయ్య, సుగుణ, రాజేశ్వరి, మల్లయ్య, పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో సంకష్టహర చతుర్థి

గన్నేరువరం, జనవరి 5: మండలంలోని పారువెల్ల గ్రామంలో శుక్రవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీలక్ష్మీ గణపతిదేవాలయంలో ఘనంగా వేడుకలను ప్రజాభక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభక్తమండలి సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

బాధితురాలికి అభరణాలు అప్పగించిన పోలీసులు

సుల్తానాబాద్, జనవరి 5: ఆసుపత్రికి ఆటోలో వెళ్తున్న ఓ మహిళ తన నగలు భద్రపరుచుకున్న పర్సును పోగొట్టుకోగా పోలీసులు పర్సు ఆచూకీ తెలుసుకొని ఆమెకు అందజేసిన సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బొం గోని భాగ్య కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లేందుకు ఆటోలో సుల్తానాబాద్‌కు వస్తున్నది.సుల్తానాబాద్‌లో ఆటో దిగిన తరువాత డబ్బుల కోసం పర్సు చూసుకోగా పర్సు కనిపించలేదు.వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. కానిస్టేబుల్ గౌరయ్య ఆమె ప్రయాణించిన వైనాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి పర్సును కనుగొన్నారు.బాధితురాలికి నగలపర్సును అందజేశారు.

లైంగిక దాడి కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

కారు, సెల్‌ఫోన్లు సీజ్.. ఏసీపీ హబీబ్‌ఖాన్

సుల్తానాబాద్, జనవరి 5:సుల్తానాబాద్ మార్కండేయ కాలనీకి చెందిన బాలికపై అత్యాచారం జరిగిన కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులు అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం రాత్రి సుల్తానాబాద్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల అరెస్ట్‌ను చూపారు. ఏసీపీ కథనం ప్రకారం..మార్కండేయ కాలనీకి చెందిన బాలికతోపాటు మరో నలుగురు కలిసి తరుచుగా కదంబాపూర్, కనుకుల గుట్టల ప్రాంతంలో కట్టెలు ఏరుకునేందుకు వెళ్లారు. సరిగ్గా నెలరోజుల క్రితం కూడా బాధితురాలితోపాటు మరో నలుగురు తలో ఒకచోట కట్టెలు ఏరుకుంటున్నారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కదంబాపూర్ గ్రామానికి చెందిన పెద్ది నగేష్, బండి శ్రీనివాస్‌లు కారులో కనుకుల గుట్టల ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఇద్దరు నిందితులు మాత్రం బాలికపై దృష్టినిలిపి, ఒక పథకం ప్రకారంగా సదరు బాలిక వద్దకు వెళ్లి ముందే తెచ్చుకున్న థమ్స్‌ప్‌లో నిద్రమాత్రలను చూర గా పోసి ఆపానీయాన్ని బాధితురాలికి తాగించారు. బాలిక కొంత మత్తులోకి వెళ్లాక పెద్ది నగేష్, బండి శ్రీనువాస్‌లు బాలికపై అత్యాచారం చేశారు. కొంత అలజడి కలుగడంతో బాధితురాలితో కలిసి కట్టెలు ఏరుకోవడానికి వచ్చిన మిగతా నలుగురు భయపడి పారిపోయారన్నారు. అత్యాచారం ఘటనను సెల్‌ఫోన్లో చిత్రీకరించి, సోషల్ మీడియా ద్వారా అందుబాటులో ఉంచారన్నారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిందని, ఈమేరకు ఇద్దరు నిందితులపై కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయడం జరిగిందని ఏసీపీ వివరించారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు.



సమావేశంలో నిందితులను అరెస్ట్ చూపుతున్న ఏసీపీ హబీబ్‌ఖాన్

● నర్సయ్యపల్లి వద్ద నిందితుల అరెస్ట్

బాలిక గ్యాంగ్‌రేప్ ఉదంతంలో నిందితులను శుక్రవారం సాయంత్రం మండలంలోని నర్సయ్యపల్లి సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారని, వీరిని శనివారం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

● కారు, సెల్‌ఫోన్లు సీజ్

నిందితులు ఉపయోగించిన కారును, సెల్ ఫోన్లను సీజ్ చేశామన్నారు. అత్యాచారం సంఘటన వీడియోను నెట్‌లో తొలగించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నిందితుల అరెస్ట్‌తో కేసు ముగిసి పోలేదని మరింత లోతుగా అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తామని ఏసీపీ వివరించారు. ఈసమావేశంలో సీఐ అడ్లూరి రాములు, ఎస్‌ఐ దేవేందర్ లు పాల్గొన్నారు.

మోపెడ్ వాహనాన్ని ఢీకొట్టిన లారీ
యువకుడి మృతి


మృతి చెందిన పిడుగు తిరుపతి

పెద్దపల్లి టౌన్, జనవరి 5: మోపెడ్ వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో శుక్రవారం యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం..మండలంలోని అప్పన్నపేటకు చెందిన పిడుగు తిరుపతి(25) పెట్రోల్ పోసుకోని తిరిగి వెళ్తుండగా గోదావరిఖని వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి తిరుపతి నడుపుతున్న టీవీఎస్ మోపెడ్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో తిరుపతి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య శైలజ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైస్‌మిల్లులో బీహార్ కూలీ మృతి

కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

కోల్‌సిటీ, జనవరి 5: ఎఫ్‌సీఐ గౌతమి నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో గల ఉమామహేశ్వర్‌రైస్ మిల్లులో పనిచేసే బీహార్ కూలీ రింటు సదార్(39) శుక్రవారం మృతి చెందాడు. అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడంటూ తోటి కూలీలు గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. కొంత సేపటికే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.కూలీల కథనం ప్రకారం..బీహార్‌లోని సమస్తేపూర్ జిల్లా కళ్యాణ్‌పూర్‌కు చెందిన రింటు సదార్ ఐదేళ్లుగా ఇక్కడి మిల్లుల్లో పనిచేస్తున్నాడు. లోడింగ్, అన్ లోడింగ్, ఇతర పనులు చేస్తున్నట్టు తోటి కూలీలు పేర్కొన్నారు. హరిహర్ అనేబ్రోకర్ వీరిని తీసుకువచ్చి మిల్లుల్లో పనిలో పెడుతున్నట్టు తెలిపారు. కాగా వడ్ల బస్తాలు మోసిన రింటుసదార్ తన కళ్లు తిరుగుతున్నాయంటూ పడిపోయాడని, అతన్ని ఆసుపత్రికి తీసుకువచ్చామని కూలీలు పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి న్యాయంచేయాలని కాంగ్రెస్, సీపీఐ, రజక సంఘం, బీసీ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులు ఆందోళనకు దిగారు. కొద్దిసేపు రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వారిని పంపించారు. అనంతరం లేబర్ అధికారి కార్యాలయం వద్ద కూడా ఆందోళన జరిపారు. బాధితుని కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీపీసీ ఎస్‌ఐ చంద్రకుమార్ ప్రభుత్వాసుపత్రికి వచ్చి కూలీలను విచారించారు.


రాస్తారోకో చేస్తున్న నాయకులు


మృతి చెందిన కూలీ రింటు సదార్

ఆందోళన చేపట్టిన వారిపై కేసు

రైస్ మిల్లులో కూలీ మృతి చెందిన ఘటనపై ఆందోళన చేపట్టిన పలువురు యువజన, విద్యార్థి నాయకులపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.రాస్తారోకో చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించినందుకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

కరీంనగర్ క్రైం, జనవరి 5 : కరీంనగర్‌లోని సెయింట్‌పాల్స్ స్కూల్ పదో తరగతి విద్యార్థి తంగవెల్లి సూర్య(15) గురువారం రాత్రి హెయిర్‌డై తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్కూల్, హాస్టల్‌లో ఉపాధ్యాయులు వేధింపుల కారణంగానే తాను ఆత్మహత్యాయత్నం చేశానని సూర్య తెలిపాడు. స్కూల్‌లో ఉపాధ్యాయులు చెప్పిన పనులు చేయకుంటే చితకబాదుతున్నారని, హాస్టల్‌లో ఉదయం తయారు చేసిన ఆహారాన్ని మధ్యాహ్నం, రాత్రి కూడా ఇస్తున్నారని, వంట పాత్రలు తీసుకురావటం, వేడి నీళ్ల తీసుకురావటం వంటి పనులను చేయిస్తున్నారని, ఇది భరించలేక ఆత్మహత్యాయత్నంచేశానని విద్యార్థి తెలిపాడు. గురువారం రాత్రి సూర్య హెయిర్‌డై సేవించి ఆత్మహత్యాయత్నం చేయగా స్కూల్ యాజమాన్యం పట్టించోకపోవటంతో తోటి విద్యార్థులు అతన్ని వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. గోదావరిఖనిలో ఉంటున్న సూర్య తల్లిదండ్రులకు విషయం తెలిసి శుక్రవారం ఆసుపత్రికి వచ్చారు. సూర్య ఆత్మహత్యాయత్నానికి కారకులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లి స్వాతి కోరారు. ప్రస్తుతం విద్యార్థి సూర్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో డిశ్చార్జి చేశారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రజనీకాంత్ డీఈవోను కోరారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి సూర్య

అదనపు కట్నానికి అబల బలి

కోల్‌సిటీ, జనవరి 5: అత్తింటివారి వేధింపుల తాళలేక గోదావరిఖని ఇందిరానగర్‌కు చెందిన ఇండ్ల మౌనిక(23) ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకుంది. అత్త చంద్రకళ, భర్తసతీష్, మామ కేశవ్‌లే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించినట్టు మృతురాలి తల్లి విజయ, తండ్రి సుధాకర్ ఆరోపించారు. ఘటనకు సంబంధించి వివరాలు... కరీంనగర్ జిల్లా నాగుల మల్యాలలో నివాసముంటున్న సుధాకర్, విజయ కూతురు మౌనికను నాలుగేళ్ల క్రితం గోదావరిఖనికి చెందిన సతీష్‌కు ఇచ్చి వివాహం చేశారు. సతీష్ ట్రాలీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వివాహ సమయంలో రూ.4లక్షల కట్నం ఇచ్చి పెళ్లి జరిపించారు. ఈ దంపతులకు కుమారుడు పుట్టిన సమయంలో మరోలక్ష రూపాయలు ఇచ్చారు. ఇంటి నిర్మాణం చేసుకుంటున్నామంటే తాము పొలం అమ్మి రూ.20లక్షలు ఇచ్చినట్టువారు పేర్కొంటున్నారు. అదనంగా రూ.10లక్షలు తేవాలని, ఇందుకు గడువు పెట్టారన్నారు. 15రోజుల క్రితం తన కూతురును చంపుతానంటూ అత్త చంద్రకళ తమను బెదిరించిందన్నారు. ఇంతలోనే తనకూతురు మృతి చెందిందంటూ సమాచారం ఇచ్చారని వాపోయారు. గోదావరిఖని ఏఎస్‌పీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ జీ కృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తండ్రి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్, చంద్రకళ, కేశవ్‌లపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.


మౌనిక మృత దేహం

సంక్షిప్తం

వివాహిత ఆత్మహత్య


మృతి చెందిన రాజలక్ష్మి

కోరుట్ల రూరల్, జనవరి 5: కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన దుంపాల రాజలక్ష్మి(35) అను వివాహిత శుక్రవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాజలక్ష్మికి అదే గ్రామానికి చెందిన మోహన్‌తో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఉపాధి నిమిత్తం మోహన్ గల్ఫ్ దేశానికి వెళ్ళాడు. గల్ఫ్ దేశంలో పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మోహన్‌కు తలకు బలమైన గాయం తగిలింది. దీంతో కొన్ని రోజులుగా గల్ఫ్ దేశంలో మోహన్ అనారోగ్యంతో బాధపడ్డాడు. ఐదురోజుల క్రితం మోహన్ గల్ఫ్ దేశం నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కొన్ని రోజులుగా రాజలక్ష్మి వెన్ను నొప్పితో బాధపడుతుంది. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాజలక్ష్మి తండ్రి జంగ గంగనర్సయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సబ్సిడీ గొర్రెల గొర్రెల పట్టివేత

- పోలీసులు అదుపులో నిందితులు


గొర్రెలను పరిక్షిస్తున్న పశువైద్యాధికారి

గొల్లపల్లి జనవరి 5 : గొర్రెల పెంపకందారులకుపంపిణీ చేసిన ప్రభుత్వ రాయితీ గొర్రెలను రెండు డీసీఎం వ్యాన్‌లలో నిజామాబాధ్ జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న ముఠాను గొల్లపల్లి ఎస్సై శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టుకున్నారు. వెల్లటూర్ మండలం రాజారాం పల్లిలో డీసీఎం వ్యాన్‌లలో 260 గొర్రెలను గొల్లపల్లి మండలం మీదుగా నిజామాబాద్ వైపు అక్రమంగా తరలిస్తుండగా ఎస్సై వాహనాల తనిఖీలో భాగంగా మండల కేంద్రంలో వాహనాలతో పాటు తరలిస్తున్న వ్యక్తులను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సంబంధిత మండల పశువైద్యాధికారికి సమాచారమందించగా పోలీసు స్టేషన్‌కు తరలివచ్చి గొర్రెలను పరిశీలించారు.61 గొర్రెలు ఇటీవల ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాయితీ గొర్రెలు ఉండడాన్ని గుర్తించారు.దీంతో రెండు వ్యాన్‌లతో పాటు నిజామాబాద్ ప్రాంతానికి చెందిన కిరణ్, సాయాజీ, పెద్దపల్లి జిల్లా ఈశపెట్ట గ్రామానికి చెందిన కోమురయ్య, జూలపల్లి మండలంన కు చెందిన రాములు, వెల్గటూర్ మండలానికి చెందిన వ్యాన్ డ్రైవర్లు నగేష్, శ్రీనివాస్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇప్పిస్తాం..'

లక్ష్మీనగర్, జనవరి 5: ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇప్పిస్తామని టీఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన గోదావరిఖని డిపోను సందర్శించారు. కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో అధ్యక్షుడు వంగర శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మణ్, రవి, శ్రీను, కేఆర్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.


టీఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి

సహకార ఎన్నికలు మరింత దూరం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

సహకార ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకురావడంతోపాటు రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థను ఏర్పాటు చేసి తాజాగా ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాలను రూపొందించాలని పేర్కొనడంతో ఈ ఎన్నికలు సకాలంలో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థను ఏర్పాటు చేసి సహకారశాఖ అదనపు రిజిస్ట్రార్ సి శ్రీనివాసరావును దీనికి అధికారిగా నియమించింది. ఇకనుంచి సహకార సంఘాల ఎన్నికలు ఈ సంస్థ ఆధీనంలో జరగనున్నాయి.

● కొత్త నిబంధనలు

జిల్లాలో ఉన్న సహకార సంఘాల ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టరే నియమిస్తారు. అన్నిరకాల సహకార, అన్ ఎయిడెడ్ సహకార సంఘాల పదవీ కాలం ముగిసే 60 రోజులకు ముందు సదరు ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ఎన్నికల సంస్థకు పంపించాల్సి ఉంటుంది. ఆయా సంఘాల ఓటర్ల జాబితాలపై ఆక్షేపణలను స్వీకరించి, మార్పులు, చేర్పులు తర్వాత తుదిజాబితాను వాటి రిజిస్ట్రార్లు ధృవీకరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కొత్తగా సహకార సంఘాలకు ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించింది. ఇతర ఎన్నికల మాదిరిగానే సహకార సంస్థలకు పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వ్యవహారం పర్యవేక్షణ అంతా రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థ పరిధిలోకి వస్తుంది. సహకార పాలకవర్గాలలో ఖాళీలు ఏర్పడిన సందర్భంలో కూడా ఎన్నికల సంస్థ వాటిని ధృవీకరించి ఎన్నికలకు ఆదేశిస్తుంది. ఏ సహకార సంఘమైనా పాలకవర్గంలో 21 మంది సభ్యులకంటే మించవద్దని కూడా ప్రభుత్వం ఆదేశించింది. కొత్త నిబంధనలు, కొత్త సంస్థ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడం, అలాగే అన్ని సహకార సం ఘాల్లో ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి ఉన్నందువల్ల ఇప్పుడిప్పుడే సహకార సంఘాల ఎన్నికలు జరిగే అవకాశం లేకుండా పోతున్నది.

»» సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణకు నోటిఫికేషన్ జారీ

● ఉమ్మడి జిల్లా పరిధిలో 134 సహకార సంఘాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 134 సహకార సంఘాలు ఉండగా జిల్లాల విభజన తర్వాత కరీంనగర్ జిల్లా 30 సంఘాలకు పరిమితమయింది. ఈ 30 సంఘాల్లోని కొన్ని గ్రామాలు సిద్దిపేట, వరంగల్ అర్బన్ జిల్లాల్లోకి వెళ్లగా, సిద్దిపేట జిల్లా పరిధిలోని కొన్ని గ్రామాలు కరీంనగర్ జిల్లా పరిధిలోకి వచ్చాయి. సిరిసిల్లా జిల్లా పరిధిలోని ఇల్లంతకుంట మండలంలోని ఒక గ్రామం కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం పరిధిలోకి వచ్చింది.

● కొత్త సంఘాల ఏర్పాటుకు నోటిఫికేషన్

జిల్లాల విభజనతోపాటు కొత్తగా ఏర్పడిన మండలాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని గ్రామాలు కూడా వివిధ జిల్లాల్లోకి వెళ్ళడంతో మార్పులు, చేర్పులతో కొత్తగా సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. జనవరి 10వ తేదీ వరకు ఆయా గ్రామాల పరిధిలోని ప్రజల నుంచి ఆక్షేపణలను స్వీకరించి, ఆ తర్వాత కొత్త సంఘాలను ఏర్పాటు చేస్తారు. దీనితో జిల్లాలో సహకార సంఘాల సంఖ్య 31కి చేరే అవకాశముంది. ప్రస్తుతం ఉన్న 30 సంఘాల్లో 15 సంఘాలకు జనవరి 31, 2013 సంవత్సరంలో మరో 15 సంఘాలకు ఫిబ్రవరి 4, 2013లో ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఈ నెల 31లోగా 15 సంఘాలకు, ఫిబ్రవరి 4లోగా మరో 15 సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ పదవీకాలం కూడా ఫిబ్రవరి 18తో ముగియనున్నది. జిల్లాల విభజన జరిగిన నేపథ్యంలో వీటిని విభజించి జిల్లాల వారిగా ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వ్ బ్యాంకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. డీసీసీబీ, సహకార సంఘాలు మినహా మిగిలిన సంఘాల్లో మహిళలకు రెండు స్థానాలు, ఎస్సీ లేదా ఎస్టీకి ఒక స్థానం కేటాయించాలనే నిబంధన కొత్తగా చేర్చారు. ఇప్పుడిప్పుడే ఆ అవకాశాలు కనిపించకపోవడంతో సహకార ఎన్నికలు ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పత్తిని తొలగించే స్రెడ్డర్


పత్తిని తొలగిస్తున్న స్రెడ్డర్ యంత్రం

హుజూరాబాద్, జనవరి 5: గులాబీ రంగు, కాయ తొలుచు పురుగు భూమిలోనే కలిసిపోయేందుకు నూతనంగా స్రెడ్డర్ అనే పరికరాన్ని శక్తిమాన్ కంపెనీ ప్రవేశపెట్టింది. శుక్రవారం మండలంలోని ఇప్పల్‌నర్సింగాపూర్‌లోని గూడూరి మల్లారెడ్డి పత్తి చేనులో ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ స్రెడ్డర్‌తో పత్తి చెటును చిన్నచిన్న ముక్కలుగా కట్ చేస్తూ బయటకు పోస్తుంది. దీని విలువ రూ. 1.75లక్షలు ఉండగా ప్రభుత్వం రూ. 50వేల సబ్సిడీ ఇస్తుందని ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏవో సునీల్ కుమార్‌లు తెలిపారు.

వనరుల దోపిడీపై పోరాడుతాం..

»» డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం
»» 'ఆంధ్రజ్యోతి' కథనాలకు అభినందనలు

కరీంనగర్ అర్బన్, జనవరి 5: ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇసుక, గోదావరి జలాల తరలింపునకు టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దోచుకుంటోందని, దీనిపై రైతులు, ప్రజలతో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని కరీంనగర్ ఉమ్మడిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అన్నారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టడానికి ప్రాజెక్టుల సందర్శన, ప్రజాసదస్సుల కార్యక్రమాన్ని త్వరలో చేపడుతున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా అస్థిత్వాన్ని కాపాడుకోవటానికి, ఇసుక, సాగు, తాగునీరు దోపిడీని నియంత్రించటానికి త్వరలో ఉద్యమం చేపడతామని, ప్రాజెక్టుల సందర్శన, ప్రజా సదస్సులకు సంబంధించిన కార్యాచరణను ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తామని మృత్యుంజయం తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమదందాలో ప్రభుత్వ పెద్దలు భాగస్వాములుగా ఉండి దోపిడీకి పాల్పడుతున్నారని, టీఆర్ఎస్ పాలనలో అతిపెద్ద కుంభకోణం 'ఇసుక దందా' అని అన్నారు. అక్రమ రవాణా అవుతున్న ఇసుకను నియంత్రించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 15 లక్షల ఎకరాలకు సాగునీటిని, తాగునీటి అవసరాలు తీర్చినమీదటనే ఇతర ప్రాంతాలకు జలాలను తరలించాలని మృత్యుంజయం డిమాండ్ చేశారు. నందిమేడారం చెరువుకట్ట ప్రమాదంపై తక్షణమే న్యాయవిచారణకు డిమాండ్ చేశారు. సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, అధికార ప్రతినిధులు ఒంటెల రత్నకర్, రహమత్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

● ఇసుక అక్రమదందాపై ఆంధ్రజ్యోతి ప్రధానసంచికలో వస్తున్న వరుసకథనాలపై ఆయన స్పందించారు. ఆంధ్రజ్యోతిలో వస్తున్న కథనాలు ప్రజలకు మేలు చేస్తున్నవని, పత్రికకు మృత్యుంజయం అభినందనలు తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ దందా ఏ స్థాయిలో నడుస్తున్నదనే విషయాన్ని ప్రతిక ద్వారా ప్రజలకు తెలుస్తోందన్నారు. ఆంధ్రజ్యోతి ప్రతికలో వచ్చిన వార్తలపై ఇటీవలి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చర్చించామని అన్నారు.


ఆంధ్రజ్యోతి పత్రిక కథనాలను చూపుతున్న మృత్యుంజయం

'జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తితో సామాజిక తెలంగాణ ఉద్యమం'

జగిత్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తితో ఫ్యూడలిజాన్ని అంతమొందించేందుకు ఉద్యమ శంఖారావాన్ని జగిత్యాల నుంచే పూర్తిస్తాం. సామాజిక తెలంగాణ సాధించే దిశగా వేస్తున్న అడుగుల్లో ప్రజలంతా కలిసి రావాలి. బడుగు, బలహీన వర్గాలకు తెలంగాణ ఫలాలు అందేవరకు మన పోరాటం సాగాల'ని ప్రజా నాట్య మండలి చైర్మన్, టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గద్దర్ అన్నారు. 1973లో జగిత్యాలకు మొదటిసారిగా వచ్చి, రైతు కూలీల విముక్తి కోసం చేసిన పోరాటంలో పాల్గొన్నానని, ఇప్పుడు ఫ్యూడలిజాన్ని అంతమొందించేందుకు జగిత్యాలలో జరుగుతున్న సదస్సులో పాల్గొంటున్నానన్నారు. జగిత్యాల జిల్లా టీమాస్ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం జగిత్యాలలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గద్దర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలవారికి తెలంగాణ ఫలాలు అందలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో తీసుకున్న ఎజెండా ఇప్పుడు లేదని, త్యాగాల తెలంగాణ ఇది కాదన్నారు. ఆయన ఫ్యూడలిజాన్ని అంతమొందించే సామాజిక తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా కలిసిరావాలిలని పిలుపునిచ్చారు. నక్సల్స్ ఎజెండానే తమ ఎజెండా అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎన్‌కౌంటర్‌లు ఎందుకు జరుగుతున్నాయో వివరణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం విఫలం కావడంతోనే కోదండరాం కొత్త పార్టీ ఆలోచన వచ్చిందని తెలిపారు. పీడిత తాడిత వర్గాలకు అధికారం వచ్చేవరకు పోరాటం సాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మహాజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గద్దర్

అప్ టూ డేట్

చెన్నమనేనికి ఊరట..!

»» కేంద్ర హోంశాఖ ఉత్తర్వులపై ఆరువారాల సస్పెన్షన్


చెన్నమనేని రమేశ్‌బాబు (ఫైల్)

వేములవాడ, జనవరి 5: వేములవాడ శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. తన పౌరసత్వం రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేయాలని చెన్నమనేని రమేశ్ ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టును ఆశ్రయించగా, ఆరు వారాల పాటు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చెన్నమనేని రమేశ్ భారతదేశ పౌరసత్వం చెల్లదని, ఆయన తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి భారత పౌరసత్వం పొందారని 2017 ఆగస్టు 31న కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించగా, ఏకపక్షంగా తీసుకున్న ఆ ఉత్వర్వులను పునఃసమీక్షించాలని చెన్నమనేని రమేశ్ మరోసారి కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే చెన్నమనేని రివిజన్ పిటిషన్‌ను సైతం కొట్టివేస్తూ డిసెంబర్ 15వ తేదీన విదేశీ వ్యవహారాల (పౌరసత్వ) విభాగం అప్పిలేట్ అథారిటీ, ప్రభుత్వ అదనపు కార్యదర్శి బి.ఆర్.శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రస్తుతం చెన్నమనేని రమేశ్ మరోసారి కేంద్ర హోంశాఖ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఈ నెల 2వ తేదీన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ఉన్నత న్యాయస్థానం చెన్నమనేని పౌరసత్వం రద్దుపై కేంద్ర హోంశాఖ ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన ఫైల్‌ను రెండు వారాల్లోగా అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. చెన్నమనేని పౌరసత్వం కొట్టివేత ఉత్తర్వులను ఆరువారాల పాటు నిలిపివేయడంతో పాటు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వి భట్ ఉత్తర్వులు జారీ చేశారు.

సంబరాల్లో టీఆర్ఎస్ శ్రేణులు..

ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వం రద్దు ఉత్తర్వులపై హైకోర్టు సస్పెన్షన్ విధించడంతో వేములవాడ నియోజకవర్గ టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలలో మునిగిపోయారు. టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం స్థానిక తెలంగాణ చౌక్ వద్ద బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, పట్టణ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు మహేశ్, హన్మాండ్లు, పాషా, ప్రసాదరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోటి లింగాలకు కొత్త శోభ



» నేడు ప్రారంభం కానున్న బోటింగ్ » పర్యాటకాభివృద్ధికి అవకాశం
» ఫలించిన చీఫ్‌విప్ కొప్పుల కృషి » పర్యాటకుల హర్షం
» రానున్న రోజుల్లో మ్యూజియం, జింకల పార్క్ ఏర్పాటు

వెల్గటూర్, జనవరి 5: శాతవాహనుల తొలి రాజధానిగా ప్రఖ్యాతిగాంచిన కోటిలింగాలకు పర్యాటక శోభ వచ్చింది. ఎల్లంపెల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో ఇక్కడ గోదావరి నిండు కుండలా కనిపిస్తోంది. దశాబ్దాలుగా ఎదిరి చూస్తున్న కల సాకారం కాబోతోంది. శనివారం నుంచి కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం కాబోతోంది. పార్వతీ పరమేశ్వరుడు కొలువై ఉన్న కోటిలింగాల అటు చారిత్రక కేంద్రంగా ఇటు పర్యాటక కేంద్రంగా బాసిల్లనున్నది. ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఎంపీపీ శ్రీనివాస్‌రావుల కృషితో కోట గోడల నగరం కోటిలింగాలకు పర్యాటక శోభ సంతరించుకోనున్నది. బోటింగ్‌తో కోటిలింగాల అభివృద్ధికి మరింత ఊతం లభించనున్నదని సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

బోట్ల ప్రయాణం ఇలా

40 సీట్ల సామర్థ్యం ఉన్న శాతకర్ణి పడవ కోటిలింగాల నుంచి లక్షెట్టిపేట రేవు మీదుగా ఎల్లంపెల్లి ప్రాజెక్టు వరకు 15 కిలోమీటర్లు నడుస్తుంది.

25 సీట్ల సామర్థ్యం ఉన్న పులోమావి పడవ కోటిలింగాల నుంచి మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట రేవు మీదుగా రాయపట్నం వంతెన వరకు 5 కిలోమీటర్లు నడపాలని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. చార్జీలు ఇంకా నిర్ణయం కాలేదు.

కోటిలింగాలకు చేరుకున్న బోట్లు

25 సీట్లు, 40 సీట్లు సామర్థ్యం గల రెండు బోట్లు, 2 సీట్ల సామర్థ్యం గల ఒక స్పీడ్ బోట్ నెల రోజుల క్రితమే కోటిలింగాలకు తీసుకొచ్చారు. వాటికి మెరుగులు దిద్దారు. మొదట డిశంబర్ 4నే పడవ ప్రయాణం ముహూర్తం ఖరారు చేశారు. పర్యాటకశాఖ చైర్మన్ పేర్వారం రాములు అందుబాటులో ఉండరని తెలిసి వాయిదా వేశారు. తరువాత ఒక్కో తేదీ నిర్ణయిస్తూ వాయిదా పడింది. చివరికి జనవరి 6న పడవ ప్రయాణానికి ముహూర్తం ఖరారు చేశారు. గోదావరిలో ప్రయాణానికి సిద్ధంగా ఉన్న పడవలను చూసి ఎప్పుడెప్పుడు ప్రయాణం చేద్దామని అక్కడికి వచ్చినవారు ఉత్సాహం చూపుతున్నారు. బోట్లకు శాతవాహన రాజులలో ప్రముఖులైన శాతకర్ణి, పులోమావి పేర్లు నిర్ణయిం చారు. శ్రీపాద ఎల్లంపెల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో కోటిలింగాల గోదావరి నీరు నిండుకుండలా ఉంది. ఈ జలాశయంలో బోటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కోటిలింగాల రేవు వద్ద బోట్లలో ఎక్కడానికి, దిగడానికి వీలుగా జెట్టి నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. 100 రక్షణ జాకెట్లు అందుబాటులో ఉంచారు. ఇప్పటికే ఎంపీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ట్రయల్ రన్ పూర్తి చేశారు. స్థాని కుల సహకారంతో కోటిలింగాల నిర్వాసితుల స్థలం స్వాధీనం చేసుకొని జోగులాంబ తరహాలో రక్షణ గోడ, హరిత హోటల్, మ్యూజియం, జింకల పార్క్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తే కోటిలింగాల పర్యాటక కేంద్రంగా విరా జిల్లే అవకాశం ఉన్నది.



గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



కోటిలింగాలను గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిదుతాం. కోటిలింగాల నిర్వాసితులు పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలిన వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసుకొని మరింత అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం కోటి లింగాలలో బోటింగ్ ప్రారంభిస్తున్నాం. పర్యాటకులు ఆహ్లాదకర వాతావరణంలో పడవలో ఎల్లంపెల్లి వరకు ప్రయాణించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశాం. భవిష్యత్తు లో కోటిలింగాలలో రక్షణ గోడ, మ్యూజియం, జింకల పార్క్ ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతాం. కోటిలింగాలను చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచేలా కృషి చేస్తాం.

ఆహ్లాదకర వాతావరణంలో బోటింగ్

ఎంపీపీ శ్రీనివాస్‌రావు



ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ సహకారంతో కోటిలింగాలలో ఆహ్లాదకర వాతావరణంలో బోటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశాం. కోటిలింగాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఇటువంటి ప్రదేశం మా ప్రాంతంలో ఉండడం మాకు గర్వకారణం. ప్రాంత వాసులు, నాయకుల కోరిక మేరకు కోటిలింగాలలో బోటింగ్ ఏర్పాటుకు కృషి చేసిన చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్‌కు, మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, పర్యాటకశాఖ చైర్మెన్ పేర్వారం రాములుకు రుణపడి ఉన్నాం.



బోటును పరిశీలిస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఎంపీపీ శ్రీనివాస్‌రావు




ప్రయాణానికి సిద్ధంగా ఉన్న బోట్లు



పడవ ఎక్కడానికి నిర్మించిన జెట్టి

ఇక ప్రీపెయిడ్ మీటర్లు



విద్యుత్ రీ చార్జి మీటర్, పక్కనే మోడెమ్

» సిమ్ కార్డులో డబ్బున్నంత సేపే విద్యుత్ వెలుగులు » మొబైల్ బ్యాంకింగ్, బ్యాంకుల ద్వారా రీ చార్జి
» ప్రభుత్వ ఆఫీసుల్లో ఏర్పాటు » కొత్త తరహా ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం

గంగాధర, జనవరి 5 : ప్రస్తుతం అవసరానికి అనుగుణంగా విద్యుత్‌ను వాడుకుని మీటర్ రీడింగ్‌తో డబ్బును చెల్లించే విధానం కొనసాగుతోంది. ఇక ఈ పద్ధతికి కాలం చెల్లిపోయే రోజులు వచ్చాయి. ముందుగా డబ్బులు చెల్లించి ఆ మేరకే విద్యుత్ వాడుకునే ప్రీపెయిడ్ మీటర్లు వచ్చాయి.. ఈ మీటర్లను తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో బిగించి ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. వరంగల్ జిల్లా కేంద్రంగా జీనెస్ కంపెనీ ద్వారా తయారవుతున్న విద్యుత్ ప్రీపెయిడ్ మీటర్లను తొలుత ఆ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అమర్చారు. రెండో విడతగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, హుజూరాబాద్, గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పీఎస్‌లు, ప్రభుత్వ క్వార్టర్లు, వీధి దీపాలు, జీపీలతోపాటు విద్యుత్ బిల్లులు చెల్లించని పలు ఆఫీసులు, కార్యాలయాల్లో 580 మీటర్లను బిగించారు.

పని చేసే విధానం

- ప్రస్తుతం ఉన్న మీటర్లను పోలి ఉన్న తీరులోనే ప్రీపెయిడ్ మీటర్లు ఉంటాయి
- సిమ్ కార్డుపై ఉండే 10 డిజిట్సే మీటర్ నంబర్‌గా పరిగణిస్తారు.
- ఈ విద్యుత్ మీటర్‌లోనే సిమ్ కార్డును బిగించి మోడెమ్‌ను మీటర్ పక్కన అమర్చుతారు.
- విద్యుత్ అవసరానికి అనుగుణంగా ముందే మీటర్‌లో అమర్చిన సిమ్ కార్డులో డబ్బును మొబైల్ బ్యాంకింగ్ ద్వారా గాని, బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేసుకొనిగాని రీ చార్జ్ చేసుకోవాలి.
- మీటర్ సిమ్ కార్డులో ఎంత మొత్తాన్ని రీ చార్జి చేసుకుంటే అంత మొత్తానికే విద్యుత్ సరఫరా జరుగుతుంది.
- సిమ్ కార్డులో రీ చార్జీ చేసిన మొత్తం విద్యుత్ సరఫరాకు అనుగుణంగా ఉండే లైట్ గ్రీన్ సిగ్నల్ రాగా, రీ చార్జీ చేసిన మొత్తం ఖర్చు అవుతుందనే సమయంలో రెడ్ సిగ్నల్ వస్తుంది.
- మీటర్‌లో రీ చార్జీ చేసిన డబ్బు మొత్తం ఖర్చు అయినట్టు రెడ్ సిగ్నల్ రాగానే మళ్లీ మీటర్‌లోని సిమ్ కార్డులో రీ చార్జి చేయాలి. లేదంటే విద్యుత్ సరఫరా నిలిచి పోతుంది.

రీ చార్జి చేసుకుంటేనే విద్యుత్ సరఫరా...

ముస్తేక్ ఉస్సేన్, జీనెస్ కంపెనీ ప్రతినిధి



కొత్తగా ప్రయోగాత్మకంగా తయారు చేసి ప్రభుత్వ కార్యాలయాల్లో పెడుతున్న ప్రీపెయిడ్ మీటర్లు డబ్బునుసిమ్‌లో రీ చార్జి చేస్తేనే విద్యుత్ సరఫరా అవుతుంది. ప్రజలు తమ అవసరానికి అనుగుణంగా తమ సిమ్ కార్డులో డబ్బును రీచార్జి చేసుకుంటే చేసుకున్న డబ్బు ఖర్చు అయ్యే వరకు విద్యుత్ సరఫరా అవుతుంది.



రీ చార్జీ చేసే సిమ్ ఉన్న విద్యుత్ మీటర్లు



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రీ పెయిడ్ మీటర్లు బిగిస్తున్నాం

అదుర్ రాజేశ్వర్, జీనెస్ కంపెనీ ప్రతినిధి



కొత్తగా తయారు చేసిన విద్యుత్ రీ చార్జీ మీటర్లను ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రభుత్వ కార్యాలయాలు, పలు సంస్థల్లో బిగిస్తున్నాం. వరంగల్ కేంద్రంగా జీనెస్ కంపెనీ ఈ మీటర్లను తయారు చేస్తుండగా, వీటిని తొలుత ప్రయోగాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో బిగిస్తున్నాం. తొలుత వరంగల్ జిల్లాలో మీటర్లను కార్యాలయాల్లో బిగించగా, ప్రస్తుతం కరీంనగర్ పట్టణంతోపాటు హుజూరాబాద్, గంగాధర ప్రాంతాల్లో పెడుతున్నాం. 580 వరకు రీ చార్జీ మీటర్లను ఇప్పటి వరకు పెట్టాం.

భక్తుల నిలువు దోపిడీ..

» అంజన్న సన్నిధిలో భక్తులకు అసౌకర్యం » పట్టించుకోని అధికారులు



భక్తుల రాకపోకల మధ్య చెప్పుల స్టాండ్

మల్యాల, జనవరి 5 : కోరిన కోర్కెలు తీర్చే కొండగట్టు అంజన్న వద్దకు అప్పుసప్పు చేసి మొక్కులు తీర్చుకోవడానికి వస్తే మొక్కులకు ముందే వ్యాపారుల నిలువు దోపిడీతో సగం మొక్కులు అక్కడే చెల్లించుకోవాల్సిన దుస్థితి నెల కొంది. ఈ తతంగం అంతా ఏళ్ల తరబడి సాగుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అంజన్నపైనే భారం వేసి ఉసురుమంటూ భక్తులు వెనుదిరుగుతున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల నిలువు దోపిడీపై దేవస్థానం అధికారులు దృష్టి సారించడం లేదంటూ పలు మార్లు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసినా అదే పరిస్థితి కనబడుతోంది. ఎంతో దూరం నుంచి వస్తే అంజన్న కొండ ఎక్కిన నుంచి అడుగడుగునా దోపిడీ చేస్తున్నారని, వ్యాపారులకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

అన్నింటా దోపిడే

కొండపైన గల దుకాణాల్లో బొమ్మలు, పూలు, పండ్లు, ఇతర వస్తువులు విక్రయించే అన్నింటా భక్తులు అధిక ధరలతో నిలువు దోపిడీ చేస్తున్నారని భక్తులు పేర్కొం టున్నారు. బొమ్మలు ఇష్టం వచ్చిన ధరలతో విక్రయిస్తున్నారని, పూలు, పండ్ల విక్రయాల చోట బోర్డులు పెట్టే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు.



భక్తుల ఫిర్యాదులు బుట్టదాఖలు

కొండపైన భక్తుల నిలువు దోపిడీపై అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోరనే విమర్శలు ఉన్నాయి. చాలా మంది భక్తులు అనేకసార్లు ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ వ్యాపారులపై తీసుకున్న చర్యలు శూన్యం కాగా, కొండపైన వ్యాపారుల చేతిలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతూనే ఉన్నారు.

చెప్పులకు రూ.5 చెల్లించాల్సిందే

కొండపైకి వచ్చే భక్తులు శ్రీ స్వామి వారి దర్శనానికి వళ్లే ముందు వారి చెప్పులను భద్రపరుచుకోవడానికి వెళ్లే ముందు వారి చెప్పులను భద్రపరుచుకోవడానికి దేవస్థానం ద్వారా కాంట్రాక్ట్ పొందిన వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా రెట్టింపు సొమ్ములు వసూలు చేస్తున్నారని భక్తులు తెలిపారు. ఒక్కో జత చెప్పులకు దేవస్థానం నిర్ణయించిన రూ.3కు బదులు రూ.5 వసూలు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెప్పులు భద్రపరుచుకునే చోట ధరల సూచి లేకపోవడంతో వారు అడిగినంత ఇవ్వాల్సి వస్తోంది. వ్యాపారులు ఇచ్చే రసీదుపై ఎలాంటి ధరల వివరాలు లేక తప్పనిసరిగా రూ.5 చెల్లించుకుంటున్నారు. ఇటీవల చెప్పులు భద్రపరిచేందుకు, పూలు, పండ్లు విక్రయించేందుకు అదనపు స్టాండ్‌లు భక్తుల మధ్యనే ఏర్పాటు చేయడంతో రద్దీ రోజుల్లో భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. వీటన్నింటిపై తరచూ దేవస్థానం అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు.

వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి..

యాగండ్ల లక్ష్మీనారాయణ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు, మల్యాల

కొండపైన భక్తులు వ్యాపారుల చేతిలో నిత్యం నిలువు దోపిడీకి గురవుతున్నారు. చెప్పులు భద్రపరుచు చోట, బొమ్మలు, పూలు, పండ్ల విక్రయ దుకాణాలు తదితర అన్ని చోట్ల ధరల బోర్డు ఏర్పాటు చేయాలి. గతంలోనూ తాము అధికారులకు విన్నవించాం. స్పందన లేదు. అధిక ధరలతో నిలువు దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.

ధరల బోర్డులు ఏర్పాటు చేస్తాం...

శ్రీనివాసచారి, ఇన్‌చార్జి దేవస్థానం టెండర్ల నిర్వహణ

భక్తులు దోపిడీకి గురి కాకుండా ఆయా దుకాణాల వద్ద ధరల బోర్డులు ఏర్పాటు చేయిస్తాం. అధిక ధరలతో వ్యాపారులు ఇబ్బందులకు గురి చేస్తే దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకురావాలి. అధిక వసూళ్లకు పాల్పడే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.



వివరాలు లేని చెప్పుల రసీదులు

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D).
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY							
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.



అడ్మిషన్స్

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించినవారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడో' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర దీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) రోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరో బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోస్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) భాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్‌ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

అలరించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

కొత్తపల్లి : కొత్తపల్లి గ్రామశివారు అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను సంక్రాంతి శోభ పేరుతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థులు పలు వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి,, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


భోగి మంటలతో విద్యార్థులు


కమాన్‌పూర్ పైపులైన్ పగలడంతో చిమ్ముతున్న నీరు

మిషన్ భగీరథ ట్రయల్ రన్

కొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నీరందించే దిశగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఆయా గ్రామాలకు నీరందించేందుకు గత నెల 24వ తేది నుంచి అధికారులు ట్రయల్ రన్ చేపటారు. పది రోజులుగా ఆయా గ్రామాల్లోకి నీరు అందించేందుకు లీకేజీలను పరిశీలిస్తున్నారు. శుక్రవారం చింతకుంట వద్ద పైపు పగిలిపోయింది. ఈ పథకం ద్వారా మొదటగా 55 హ్యాబిటేషన్‌లకు జనవరిలో నీరందించేందుకుఅధికారులుకసరత్తుచేస్తున్నారు.

డ్రోన్ కెమెరాకు చిక్కిన 12 మంది మందుబాబులు

కరీంనగర్ క్రైం, జనవరి 5 : కరీంనగర్ పోలీసులు తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్, ఎల్ఎండీ, తిమ్మాపూర్ గ్రామశివారులో శుక్రవారం నిర్వహించిన డ్రోన్ కెమెరా ఆనరేషన్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 12 మంది మందుబాబులను పోలీసులు పట్టుకున్నారు. చిన్నముల్కనూర్‌కు చెందిన పి శేఖర్, నుస్తులాపూర్‌కు చెందిన డి మహేశ్, ఎ రవి, వి అనిల్, ఎ సంపత్, ముల్కనూరుకు చెందిన పి రమేశ్, మందరగిరికి చెందిన వి చందు, మల్లాపూర్‌కు చెందిన పి శ్రీనివాస్, బి రాజు, ఎం కుమార్, తిమ్మాపూర్‌కు చెందిన ఎం వీరేష్, టి శ్యాంలు పట్టుబడ్డారు. వీరిపై ఎల్ఎండీ పోలీసు ఠాణాలో కేసులు నమోదయ్యాయి.

'నేరాల నియంత్రణకే...'

కరీంనగర్ రూరల్, జనవరి 5: నేరాలను నియంత్రించేందుకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని దుర్శేడ్ గ్రామంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావు 3 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన 10 సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావు సర్పంచ్ లక్ష్మి, కరీంనగర్ రూరల్ సీఐ శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే నియోజకవర్గానికి అధిక నిధులు

» ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కొత్తపల్లి, జనవరి 5: రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు వచ్చాయని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖాజీపూర్ గ్రామ పరిధిలోని ఐలవాని పల్లె నుంచి పిడబ్ల్యు రోడ్డు వరకు కోటి 70లక్షల రూపాయలతోచేపట్టనున్న రహదారి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాజీపూర్ నుంచి ఐలవాని పల్లెకు కనెక్టివిటి రోడ్డు మంజూరు కానుందని తెలిపారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

మండలంలో మారుమూల గ్రామాలన్నీ మరింత అభివృద్ధి చేసి ప్రజలకు జవాబుదారిగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అలివేణి మంగ, శేఖర్‌రావు,ఆరె అనిల్ కుమార్ గౌడ్, ఎంపీటీసీలు తుల బాలయ్య, సాబీర్ పాషా, గ్రందాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ జువ్వాడి రాజేశ్వర్‌రావు, నాయకులు భూక్య తిరుపతినాయక్, పిట్టల రవి, సూర్య శేఖర్, దావ కమలమనోహర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'హాక్‌ఐ' యాప్ మీట నొక్కితే సత్వరమే స్పందిస్తాం

» సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 5 : పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన హాక్‌ఐ యాప్‌లోని ఒక్కమీట నొక్కితే పోలీసులు సత్వరమే సత్వరమే స్పందించి రక్షణ కల్పిస్తారని కరీంనగర్ పోలీసుకమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ వివిధ జూనియర్ కళాశాల, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వైద్య, వృత్తి కళాశాలల యజమానులు, ప్రిన్సిపాళ్ళకు కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో హాక్‌ఐ ఆప్ సేవలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సీపీ ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. శాంతిభద్రతలకు సంబంధించి వివిధ రకాల సమస్యలను ప్రజలు పోలీసు ఠాణాలకు రాకుండానే పోలీసులకు సమాచారాన్ని అందించేందుకు అన్నివర్గాల ప్రజల సౌకర్యార్థం హాక్‌ఐ ఆప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రైవేట్ వాహనాల్లో మహిళలు ప్రయాణం చేసే సమయంలో ఏదైనా ప్రమాదం అనుమానం వస్తే ఆ వాహనం సమాచారాన్ని హాక్‌ఐ ఆప్ ద్వారా అందిస్తే కుటుంబంలోని ఐదుగురు సభ్యులతోపాటు పోలీసు అధికారులకు గూగుల్ మ్యాప్ ఆధారంగా అలారమ్ శబ్దంతో సమాచారం చేరుతుందన్నారు. కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో ఇప్పటివరకు 32 వేల మంది హాక్‌ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని, కమిషనరేట్‌లో 60 వేల మంది హాక్‌ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. వివిధ విద్యాసంస్థల యజమానులు, ప్రిన్సిపాళ్లు హాక్‌ఐ ఆప్‌పై సంబంధిత విద్యార్థులకు అవగాహన కల్పించి హాక్‌ఐ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో వివిధ విద్యాసంస్థల యజమానులు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో 10 రోజుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసు కమిషనర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రామడుగు మండలానికి చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి, ఇద్దరు మానసిక వికలాంగులు తమ ఒక నెల ఫించన్లు విరాళంగా అందజేసి అందరికి ఆదర్శంగా నిలిచారని సీపీ అభినందించారు.

జ్యోతిష్మతిలో ఉద్యోగ నియామకాలు

తిమ్మాపూర్, జనవరి 5: జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించడానికి ప్రముఖ బహుళజాతి సంస్థలు రానున్నట్లు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. క్యాప్ జెమిని, వెస్ప్రా, ఆక్సిస్ గ్లోబల్ ఆటోమేషన్, మల్టీ ప్లయర్ సొల్యూషన్స్ కంపెనీలు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నుండి వచ్చి ఉద్యోగ నియామకాలు జరిపేందుకు తమ కళాశాలకు రానున్నాయని తెలిపారు. ఈ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సాగర్‌రావు తెలిపారు.

'అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి'

కొత్తపల్లి, జనవరి 5: మహిళలు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ ఎంపీడీవో దేవేందర్‌రాజు, సీతారాంపూర్ సర్పంచ్ జంగిలి సాగర్ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సాత్విక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీతారాంపూర్ పరిధిలో మొదటి విడతలోనే 50 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి కిరణ్, సాత్విక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నల్ల మంజులత, వివిధ గ్రూపుల ప్రతినిధులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ సదస్సు

తిమ్మాపూర్, జనవరి 5: జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 3వ, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్టార్టప్ ఎకో సిస్టమ్-స్ట్రాటజీస్ టు డెవలప్ అనే అంశంపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ సదస్సులో పసిఫిక్ ఆసియా డివైన్ వర్డ్ యూనివర్సిటీ హెడ్ ఆఫ్ బిజినెస్ స్టడీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ వెంకట్రావు దేవరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాపారం ప్రారంభించాలంటే ఎలాంటి ఆలోచనలు కావాలి, నిధులు ఎంత కావాలి తదితర అంశాలపై వివరించారు. దేశంలో ప్రధాన సమస్యల సాధనకు సరికొత్త ఆలోచనలు ఉత్పత్తిచేస్తే సమాజంలో ఉండే అసమానతలు తొలగి ఆర్థికంగా భారత్ పురోభివృద్ధి సాధిస్తుందని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. మంచి స్టార్టప్ ఆలోచనలు ఇచ్చిన నాలుగు టీంలకు రెండు వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను మ్యాక్స్‌గేట్ అకాడమీ వ్యవస్థాపకుడు ఎం మహేశ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె వెంకట్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో భూవివాదం

కొత్తపల్లి: మండలంలోని కమాన్‌పూర్‌లో కేటాయించిన ప్రభుత్వ స్థలంలోని లబ్ధిదారుల మధ్య విభేదాలు ముదురుతున్నాయి. స్థలం మాదంటే మాదేనంటు మరో వర్గం మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఆ స్థలంలో ఉన్న మామిడి చెట్లను కొట్టేశారు.ఈ వివాదం పోలీస్ స్టేషన్‌కు దారితీసింది. గ్రామానికి చెందిన ఓ నాయకుడి పోద్బలంతోనే తోటను ధ్వంసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ఆరె అనిల్ కుమార్ సంఘటనా స్థలానికి వెల్లి బాధితులను పరామర్శించారు.

ఉత్సాహంగా జీకే యూత్ మహిళా క్రికెట్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: జీకే యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరీంనగర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. పోటీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మహిళా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 4 జట్లు పాల్గొన్నాయి. ఉదయం డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ క్రీడాకారిణులను పరిచయం చేసుకుని మ్యాచ్‌లను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో మొట్ట మొదటిసారిగా మహిళా క్రికెట్ పోటీలను నిర్వహించిన ఘనత జీకే యూత్‌కు దక్కిందన్నారు. క్రికెట్‌లో మహిళలు, బాలికలు పాల్గొని ప్రతిభచాటి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. మరిన్ని మహిళా క్రికెట్ జట్లు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీకే యూత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలోజు వెంకట్, పూసాల శ్రీకాంత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

● ప్రతిభచాటిన మహిళా జట్లు

మహిళలకు నిర్వహించిన ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొనగా, క్రీడాకారిణులు బ్యాటింగ్, బౌలింగ్‌లలో మంచి ప్రతిభచాటారు. మొదట నిర్వహించిన సుఫాసిన్‌వెంట్, గౌతమ్ ఎలెవన్ జట్ల మధ్య మ్యాచ్‌లో గౌతమి ఎలెవన్ జట్టు విజయం సాధించింది. అలాగే రెండవ మ్యాచ్‌లో అల్ఫోర్స్ ఎలెవన్, జీసీసీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించిన అల్ఫోర్స్ ఎలెవన్ జట్టు విజయం సాధించింది.

విజేత అల్ఫోర్స్ జట్టు

జీకె యూత్ కరీంనగర్ నియోజకవర్గ స్థాయి మహిళ క్రికెట్ పోటీల విజేతగా ఆల్ఫోర్స్ జట్టు నిలిచింది. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన మహిళల క్రికెట్ పోటీల్లో ఆల్ఫోర్స్ మహిళల జట్టు ఫైనల్స్‌లో గౌతమ్ ఎలెవన్ జట్టుపై 9 పరుగుల తేడాతో విజయం సాధించి పోటీల చాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన జట్టును ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్ క్రికెట్ కోచ్ చందు, వరుణ్‌కుమార్, జీకె యూత్ అధ్యక్ష, కార్యదర్శులు మొగిలోజు వెంకట్, పూసాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన సోషల్ వెల్ఫేర్ డీడీ

గణేశ్‌నగర్, జనవరి 5: జిల్లాలోని గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పెరిక యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించారు.

విద్యార్థులతో బోధన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊపందుకున్న వరినాట్లు

చొప్పదండి, జనవరి 5: రబీ వరినాట్లు ఊపందుకున్నాయి. నవంబర్ చివర, డిసెంబర్ మొదటి వారంలో నారుపోసిన రైతులు నాట్లు వేస్తున్నారు. వారం రోజులుగా అందరు ఒకేసారి వరినాట్లు వేసుకోవడానికి సిద్ధంకాగా కూలీల కొరత ఏర్పాడింది. నాటు కూలీ 20 రోజుల కింద 200 రూపాయలు ఉండగా వారం క్రితం 250 రూ పాయలు, తాజాగా 300 రూపాయలకు పెరిగింది. మండలంలో దాదాపు 10 నుంచి 15 వేల ఎకరాలలో వరిసాగును రైతులు చేపడుతుండగా ఇప్పటి వరకు సగభాగం పూర్తయినట్లు అంచనా. శ్రీరాంసాగర్ నీరు విడుదల కావడం తో వరిసాగు విస్తీర్ణం బాగా పెరుగుతుంది. బావులతోపాటు కాల్వ కింద ఆయకట్టులో కూడా వరిసాగుకు రైతులు మొగ్గ చూపుతున్నా రు. గత ఏడాది కూడా వరిసాగు విస్తీర్ణం బాగా పెరగడమే కాకుండా ఇదే మాదిరిగా కూలీ ధరలు పెరగగా రైతులకు పెట్టుబడి బాగాపెరిగిపోయింది. 99శాతం దొడ్డురకం నారును రైతు లు పోసుకోగా బతుకమ్మ, ఎంటీయు 1153, ఎం టీయు 1150తోపాటు కూనారం సన్నాలు వరి రకపు విత్తనాల సాగును చేపట్టారు. కాలువ నీ టి విడుదల ఆలస్యం కావడంతో వరినాట్లు ఈ నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంది.


వరినాటు వేస్తున్న మహిళలు

కూలీల కొరత తీవ్రంగా ఉంది

- మారు తిరుపతిరెడ్డి, రైతు



వరినాటు వేయడానికి కూలీల కొరత తీవ్రంగా ఉంది. నాటుకు రోజుకు 300 రూపాయలు అడుగుతున్నారు. కాల్వనీటిని నాట్లు పూర్తయ్యే దాకా వారాబందీ కాకుండా నిరంతరంగా సరఫరా చేయాలి.

నిరంతర కరెంట్‌ను హర్షిస్తూ సీఎం ప్లెక్సీ క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గంగాధర, జనవరి 5 : ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాను హర్షిస్తూ శుక్రవారం గంగాధర మండల కేంద్రంలో రైతులు, టీఆర్ఎస్ నాయకులు సీఎం ప్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. 24 గంటల విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని, దీనికి సీఎం కేసీఆర్ చలువేనని హర్షిస్తూ రైతు మండల రైతు సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు వరాల సుదాకర్, కురిక్యాల సర్పంచ్ నేరెళ్ల భూమాగౌడ్, ఎంపీటీసీ బావు మల్లేశం, మాజీ సర్పంచ్ పుల్కం గంగన్న, మాజీ కోఆప్షన్ మెంబర్ బాషుమియా, రైతులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గంగాధర, జనవరి 5 : పట్టుదల, ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రత్యేక అధికారి, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ యాదయ్య పిలుపు నిచ్చారు. గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టెన్త్ విద్యార్థుల ప్రత్యేక శిక్షణా తరగతులు, విద్యాబోధన తీరును శుక్రవారం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న విద్యాబోధనను అర్థం చేసుకుని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తే టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట ఎల్ఇపీ పరిశీలకుడు ఎండి అబ్దుల్ బాసిత్, హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ

రామడుగు, జనవరి 5 : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపుచేయవచ్చు అని పోలీసులు తెలపడంతో మండల ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తున్నారు. మేము సైతం అంటు ప్రజలు స్వచ్ఛందగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. సీపీ కమలాసన్‌రెడ్డి పిలుపు మేరకు రామడుగు ఎస్ఐ నరేశ్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలో ప్రదాన వ్యాపార కేంద్రమైన గోపాల్‌రావుపేటలో అలాగే వెలిచాల, తిర్మలాపూర్ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీసుల ఇచ్చిన స్పూర్తితో చిన్న గ్రామల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి సర్పంచుల మందుకు వచ్చారు. వన్నారం, షానగర్, దేశరాజ్‌పల్లి, వెదిర తదితర గ్రామాల్లో సీసీ కెమరాల కోసం ప్రజలు విరాళలు అందజేయగా త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ (ఫైల్)

అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం

నరేశ్‌రెడ్డి రామడుగు, ఎస్ఐ



సీపీ పిలుపు మేరకు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ప్రధాన కేంద్రాల్లో ప్రజల ఇచ్చిన లక్షలాది రూపాయలు విరాళాలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. మేము సైతం కార్యక్రమ ంలో భాగంగా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. నెల రోజుల్లో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

చొప్పదండి, జనవరి 5: మహారాష్ట్రలో దళితులపై దాడికి నిరసనగా చొప్పదండిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మతం పేరుతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరి మహేశ్, పట్టణ అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్, నాయకులు క్రాంతి, రత్నం, మధు, లక్ష్మణ్, శ్రీకర్, తిరుపతి, ప్రశాంత్, సదానందం, అనిల్, కార్తీక్, విశ్వాస్, సతీశ్, నందు, భీంరాజ్, అశోక్, నరేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను పేదలు వినియోగించుకోవాలి


చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే శోభ, నాయకులు

గంగాధర, జనవరి 5 : సీఎం సహాయ నిధి డబ్బును పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొడిగె శోభ పిలుపునిచ్చారు. గంగాధర చౌరస్తాలోని తన పార్టీ కార్యాలయంలో శుక్రవారం బూర్గుపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాల సభ్యులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శోభ అందించారు. ఎమ్మెల్యే శోభ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సరిగా లేని పేదలు వైద్యం కోసం ఆసుపత్రుల్లో వెచ్చించిన డబ్బును తిరిగి పొందేలా సీఎం సహాయ నిధి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఎండి నజీర్, ఏఎంసీ డైరెకర్లు సుందగిరి చంద్రబాబు, గ డ్డం స్వామి, కంకణాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య సేవకులు ఆర్ఎంపీలు

రామడుగు: గ్రామీణ ప్రజలకు తక్షణ వైద్యం అందిస్తున్న మంచి సేవకులు ఆర్ఎంపీలని చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. మండల కేంద్రంలో ఆర్ఎంపీ భవన్ నిర్మాణానికి సీడీపీ నిధులను మంజూరు చేశారు. కార్యక్రమంలో మండల ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

శబరిమలైకి తరలివెళ్లిన అయ్యప్పదీక్షాపరులు


ఇరుముడి కడుతున్న గురుస్వామి

చొప్పదండి, జనవరి 5: చొప్పదండి మండల కేంద్రం నుంచి అయ్యప్పదీక్షాపరులు శబరిమలైకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చొప్పదండిలోని శ్రీమణికంఠ వెంకటేశ్వర ఆలయంలో గురుస్వామి గొల్లపల్లి శ్రావణ్ దీక్షాపరులకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. దీక్షాపరులు, వారి కుటుంబ సభ్యులతో ఆలయం కిక్కిరిసిపోయింది.

జడ్పీ పాఠశాల తనిఖీ

చొప్పదండి, జనవరి 5: చొప్పదండి జడ్పీ బాలుర పాఠశాలను రాష్ట్ర పరిశీలన బృందం శుక్రవారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా 3ఆర్ఎస్‌లో సాధించిన ప్రగతితోపాటు సీసీఈ అమలును అడిగి తెలుసుకున్నారు. 3ఆర్ఎస్‌పై థర్డ్ పార్టీ నిర్వహించిన పరీక్ష విధానంపై సమీక్ష జరిపి ఉపాధ్యాయుల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు కె లక్ష్మారెడ్డి, మహేందర్‌రావు, ఎంఈవో రాజస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

థర్డ్ పార్టీ పరీక్షలు


పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

గంగాధర, జనవరి 5: గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం థర్డ్ పార్టీ పరీక్షలు నిర్వహించారు. రాయడం, చదవడం, గణిత ప్రక్రియల సాధన కోసం ఈ థర్డ్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల పరిశీలకుడిగా నర్సింహులపల్లి యూపీఎస్ వంగ అశోక్ వ్యవహరించారు.

కూరగాయల సాగుతో లాభాలు

రామడుగు, జనవరి 5: ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో కూరగాయాల సాగు రైతులకు మంచి లాభాలు ఉన్నాయని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు అన్నారు. రామడుగు మండలం వెలిచాలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న కూరగాయాల సాగును పరిశీలించారు. ఉపాధిహామీ కింద ఇచ్చిన నిధులను వినియో గించుకోవాలని పిలు పునిచ్చారు. సర్పంచ్ వీర్ల నర్సింగరావు. ఎం పీడీవో రాధారాని తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్‌కు జిల్లా క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: హైదరాబాద్‌లో 8, 9 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతిరావు, నందెల్లి మహిపాల్ ప్రకటించారు. అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన పోటీల్లో ప్రతిభచాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు. ఎంపికైనవారు 7న ఉదయం 8 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో జనన ధ్రువపత్రం, పాస్‌పోర్టు ఫోటోతో హాజరుకావాలని కోరారు.

- అండర్-10 బాలుర విభాగంలో ఎండీ అబ్దుల్ సమీ, జుబేర్, ఆర్ శ్రీనివాస్, టి సాయికీర్తన, బాలికల విభాగంలో పి సాయిస్నిగ్ధ, ఎం మహాలక్ష్మి, పి స్పందన ఎంపికైనారు. అండర్-12 బాలుర విభాగంలో బి ఆదర్శ్, జె అంజికుమార్, కె భరద్వాజ, బాలలికల విభాగంలో పి సృజన, డి నిఖిల, జి హర్షిణి, ఎన్ సాయిసుమ ఎంపికైనారు. అండర్-14 బాలుర విభాగంలో ఎ తరుణ్, జి సాయి మనోజ్, ఎస్ రంజిత్, కె విశ్వంత్, టి శ్రీనాథ్, ఎం పవన్, బాలికల విభాగంలో ఎం కనక, ఎన్ వర్ష, బి త్రిష, జె రేణుక, డి ఆశ్రిత, , ఎన్ సమీర ఎంపికయ్యారు.

అధికారుల నిర్లక్ష్యం.. అభివృద్ధి పనులకు ఆటంకం

కరీంనగర్ టౌన్, జనవరి 5: కరీంనగర్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ అమలు చేసిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా నగరపాలక సంస్థకు దాదాపు 25.50 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అవకాశమిచ్చింది. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ఏ డివిజన్ నుంచి వచ్చిన ఆదాయంలో సగం ఆయా డివిజన్లలోనే ఖర్చు చేయాలని, మిగిలిన నిధులను అవసరమైన చోట వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాలని నగరపాలక సంస్థ పాలకవర్గం తీర్మానించింది.


నగరపాలక సంస్థ కార్యాలయం (ఫైల్)

● మొదటి విడతలో 41 పనులు

ఇందులో భాగంగా మొదటి విడతలో 7 కోట్ల రూపాయలతో 41 పనులను చేసేందుకు గత నెలలో టెండర్లను నిర్వహించారు. టెండర్లలో సీసీ రోడ్లను ఎం-30 డిజైన్‌తో చేయాలని నిబంధనలను చేర్చాల్సిన అధికారులు తప్పుగానో లేక కావాలనో కానీ ఎం-20 డిజైన్‌తో పనులు చేయాలని టెండర్ ప్రకటన జారీ చేశారు. ఆన్‌లైన్ ద్వారా టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు ఎం-20 డిజైన్‌తో అంచనా వేసి కొటేషన్లను దాఖలు చేశారు. ఈ టెండర్లలోని పనులను సిండికేట్ అయ్యేందుకు కాంట్రాక్టర్ల సంఘం తాత్కాలిక కమిటీని నియమించుకుంది. ఈ కమిటీ సిండికేట్‌కు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టడంతో పోటాపోటీగా అంచనా రేట్ల కంటే తక్కువతో కొటేషన్లను దాఖలు చేసి పనులు దక్కించుకున్నారు. ఎం-30 డిజైన్‌తో పనులు చేయాల్సి ఉండగా ఎం-20తో టెండర్లు పిలిచిన అధికారులు ఎం-30తో పనులు చేయాలని అగ్రిమెంట్ సమయంలో ఈ నిబంధనను మార్చుతామని చెప్పడంతో కాంట్రాక్టర్లు ఈ కారణాన్ని చూపుతూ టెండర్లను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని స్టాండింగ్ కమిటీ సభ్యుల ద్వారా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమయ్యే సమయంలో రద్దు చేయడం కంటే నిబంధనలను మార్చితే సరిపోతుందని మేయర్ అన్నారు. దీంతో కొంత మంది కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లారు. కోర్టు నుంచి ఇంకా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు రాకపోయినా పనులు నిలిచిపోతాయనే చర్చ జరుగుతుంది.

● రెండు గ్రూపులుగా కాంట్రాక్టర్లు

కోర్టు నుంచి ఆదేశాలు వచ్చే లోగానే వర్క్ ఆర్డర్ ఇవ్వాలని లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ నోటీసులను అధికారులు జారీ చేశారు. ఇలా మొదటి నుంచి వివాదాస్పదంగా మారిన ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో చేపట్టే పనులతో కాంట్రాక్టర్లు రెండు గ్రూపులుగా చీలిపోయారు. కాంట్రాక్టర్ల సంఘం నుంచి తాము విడిపోతున్నట్లు కొందరు ఏకంగా కమిటీకి ఆర్జీ పెట్టుకున్నారు. మరికొందరు సింగిల్ టెండర్ వేసిన తమకు కనీసం సమాచారం ఇవ్వకుండా కోర్టుకు ఎలా వెళ్తారని ప్రశ్నిస్తుంటే, మరికొంతమంది కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్ళిన తర్వాత ఎలా ఎల్‌ఓఎ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇలా మొదటి విడుత ఎల్‌ఆర్‌ఎస్ టెండర్లలొల్లి నగరపాలక సంస్థలో అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య చిచ్చుపెట్టింది. ఇక రెండో విడుత పనులు ఎలా జరుగుతాయోననే చర్చ అప్పుడే జరుగుతుంది.

● ఐదు లక్షలలోపు పనులు నామినేషన్ పద్ధతిలో

మొదటి విడతలో ఐదు లక్షలకు పైగా పనులను టెండర్ల ద్వారా పిలిచిన అధికారులు ఐదు లక్షలలోపు పనులకు టెండర్లను నిర్వహించకుండా నామినేషన్ పద్దతిలో ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అయితే టెండర్లలో అంచనా రేట్ల కంటే 20శాతం వరకు తక్కువతో కోట్ చేయడంతో బల్దియాకు ఆదాయం వస్తుంటే నామినేషన్ పద్దతిలో పనులు ఇవ్వడం బల్దియా ఆదాయానికి గండి కొట్టడం కాదా అని కొంత మంది కాంట్రాక్టర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. టెండర్ ప్రకటన ఇచ్చే ముందు నిబంధనలను సరిగా పరిశీలిస్తే అసలు ఈ సమస్యలు ఉత్పన్నమయ్యేవి కాదని, అధికారుల నిర్లక్ష్యంతో ఒక తప్పుకు మరో తప్పు వెతుకుతున్నారని, మొత్తంగా పనులు జరుగని పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించి, ఇకపై పిలిచే టెండర్లలో పూర్తిస్థాయిలో నిబంధనలను పాటిస్తే పనులు వేగవంతమవుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పత్తి కంటే పట్టు పరిశ్రమ లాభదాయకం


పట్టు పరిశ్రమ షెడ్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాస్

హుజూరాబాద్, జనవరి 5: పత్తి కంటే పట్టు పరిశ్రమ లాభదాయకమని హార్టికల్చర్, సెరికల్చర్ జిల్లా అధికారి బండారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ మండలం లోని ఇప్పల్‌నర్సింగాపూర్‌లో గూడూరు మల్లారెడ్డి పట్టు పరిశ్రమ గోదాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టు పరిశ్రమకు ఉపాధి హామీ పథకం కింద లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక్కసారి మల్బరీ మొక్క పెంచితే 15సంవత్సరాల వరకు మల్బరీ ఆకు లభిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 250ఎకరాల్లో పట్టు పరిశ్రమలను సాగు చేస్తున్నారన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ కేతిరి దామోదర్‌రెడ్డి, ఏవో సునీల్‌కుమార్, ఏఎస్‌వో వెంకట్‌రెడ్డి, రోహిత్, రాజు, యతిందర్, రైతులు వి వెంకట్‌రెడ్డి, కె తిరుపతిరెడ్డి, జి మల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌యూకు 12బీ హోదా కల్పించండి

కరీంనగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): శాతవాహన విశ్వవిద్యాలయానికి 12బీ హోదా కల్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) చైర్మన్ ప్రొఫెసర్ ధర్మేంద్రపాల్‌సింగ్‌ను కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం ఢిల్లీలో ఉన్నత విద్యా శాఖ రాష్ట్ర కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటరమణ, శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డితో కలిసి ఎంపీ యూజీసీ చైర్మన్‌ను కలిసి శాతవాహన విశ్వవిద్యాలయానికి 12బీ హోదా మంజూరు ఆవశ్యకతను తెలియజేశారు. యూజీసీ చైర్మన్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల కల్పనలపై తీసుకుంటున్న చర్యలలో ఉత్తమంగా నిలుస్తోందని కొనియాడారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ కంరిజిస్ట్రార్ అర్చన ముద్గల్‌ను కూడా కలిసి శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కోర్సులకు తగు ప్రాముఖ్య కలిగించాలని ఎంపీ వినోద్‌కుమార్ కోరారు.


యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ ధర్మేంద్రపాల్‌సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ వినోద్ కుమార్

మిషన్ భగీరథ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

» ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ ఎ శరత్

కరీంనగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ ఇంజనీర్లతో పనుల ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2:45 గంటలకు తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలోని రా వాటర్ కలెక్షన్ వెల్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, తాగునీటి సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్(మిషన్ భగీరథ) వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రటరీ స్మితా సబర్వాల్, ఉమ్మడి జిల్లా ఎంపీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎస్‌ఈ అమరేంద్ర, ఇఇ చల్మారెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ శరత్

వార్తలు

'కుమ్మరులను ఎంబీసీలో చేర్చాలి'


మాట్లాడుతున్న మొగిలిచర్ల వీరన్న

సుభాష్‌నగర్, జనవరి 5: కుమ్మరి కులస్తులను ఎంబీసీ(ఏ)లో చేర్చాలని కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వీరన్న కోరారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఉమ్మడిజిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రణాళిక సంఘం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య, మొగిలిచర్లవీరన్నలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా కుమ్మర ఫెడరేషన్‌కు నిధులు విడుదల చేయడం లేదని తెలిపారు. రూ.4 కోట్ల 75 లక్షల బకాయిలు విడుదల చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినప్పటికీ ఇంత వరకు నిధులు విడుదల చేయలేదన్నారు.

● జిల్లాల కమిటీలు..

సమావేశంలో నాలుగు జిల్లాల కమిటీలను ఆయన ప్రకటించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నాంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోరెపు లక్ష్మయ్య, సిరిసిల్ల జిల్ల అధ్యక్షుడిగా ఎనగందుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా అన్నారపు కనకయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా నాంపల్లి రాజేశం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూటి దేవరాజు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఇజ్జగిరి భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా నిజానపురం దేవయ్యలను ప్రకటించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి రాధారపు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, వీరయ్య, నాంపల్లి శంకర్, భూమయ్య, రంజిత్, ఎనగందుల వెంకన్న, ప్రభాకర్, నాంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

నేడు మిషన్ భగీరథపై సమీక్ష

తిమ్మాపూర్, జనవరి 5: సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్‌భగీరథ పనులు ప్రారంభించనున్న సందర్భంగా మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆవరణలో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ హాజరుకానున్నారు. వీరితోపాటు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు స్మితా సబర్వాల్ హాజరుకానున్నారు. రివ్యూ సమావేశానికి ప్రముఖుల రాక సందర్భంగా ఎల్‌ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద పనులను శుక్రవారం మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ జగన్‌మోహన్‌రావు, కరీంనగర్ ఎస్‌ఈ అమరేంద్ర, ఈఈ చల్మారెడ్డి, డీఈ త్రినాథ్, ఇతర అధికారులు పనులను పరిశీలించారు.

లయబ్రహ్మకు నీరాజనాలు..

» నేటి నుంచి వేములవాడలో శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు

వేములవాడ , జనవరి 5: నాదబ్రహ్మా, సద్గురు శ్రీత్యాగరాజస్వా మివారికి కళాప్రియులు నీరాజనాలు పలికేందుకు రం గం సిద్ధమైంది. నాద, లయబ్రహ్మను స్మరిస్తూ దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ప్రతియేటా త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 6వ తేదీ శనివారం 10వ తేదీ బుధవారం వరకు ఐదు రోజుల పాటు త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. 'ఎందరో మహానుభావులు..' వంటి ఎన్నో కీర్తనల ద్వారా సంగీతాభిమానుల హృదయాలలో చిరస్థానం సంపాదించుకుని సంగీత సాధనే పరమావధిగా జీవించిన శ్రీత్యాగరాజరస్వామి పూర్వీకు లు తెలుగువారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కాకర్లకు చెందిన త్యాగయ్య పూర్వీకులు క్రీ.శ. 16 00 ప్రాంతంలో తమిళనా డులోని తంజావూరుకు వలస వెళ్లినట్లు చరిత్రకారుల కథనం. మరపురాని మధురమైన గేయాలు, కీర్తనలతో సంగీత ప్రపంచంలో తన దైన ము ద్ర వేసుకున్న శ్రీత్యాగరాజ స్వామివారిని ఆరాధిస్తూ సా ్థనిక వయోలిన్ విద్వాంసుడు విశ్వనాథం, చెవిటి సాం బయ్యలు స్థానికుల ప్రోత్సాహంతో 1952లో వేముల వాడలో శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. 1962 నుంచి శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం తరపున ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి పలువురు ప్రముఖ కళాకారులు ఇక్కడ జరుగుతున్న ఆరాధనోత్సవాలలో పాల్గొని సంగీతాభిమానులను అలరిస్తూ వస్తున్నారు. ఆరు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న శ్రీత్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలలో పలు వురు ప్రముఖ కళాకారులు తమ అద్భుతమైన ప్రతిభతో సంగీతాభిమానులను ఆకట్టుకున్నారు. మధురగాయకుడు ఘంటసాల, ప్రముఖ కర్ణాటక సం గీత విద్వాంసుడు డాక్టర్ మంగళం పల్లి బాలమురళీకృష్ణ, గాన కోకిల పి.సుశీల, ఎస్. జాన కి, సినీ గాయ కులు రామకృష్ణ, పి.బి. శ్రీనివాస్, జిక్కీ, పార్థసారథి, మనో, సునీత, గీతామాధురి, సుప్రసిద్ధ గాయకులు శోభారాజ్, వేదవతీ ప్రభాకర్, డి.వి.మోహన కృష్ణ, సినీ సం గీత దర్శకుడు లక్ష్మణసాయి, తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకులు బాలకృష్ణప్రసాద్, ప్రముఖ సినీనటి జమున, కూచిపూడి నృత్యానికి ఆద్యులు వేదాంతం సత్యనారాయణ, రాధేశ్యాం, మాండలిన్ మాంత్రికుడు శ్రీనివాస్, సి నీ కళాకారులు తనికెళ్ల భరణి, రాళ్లపల్లి వంటి ప్రముఖులు తమ అద్భుత ప్రతిభతో శ్రీత్యాగరాజ ఉత్సవాలకు వన్నె తెచ్చారు.

శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలల్లో నేడు

ఉ. 5-45 స్వస్తి పుణ్యాహవచనము

ఉ 7-25 నగర సంకీర్తన

ఉ 9-30 జ్యోతి ప్రజ్వలన, సభా కార్యక్రమం

ఉ 10-05 శ్రీత్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవాలపై ఉపన్యాసం

మ. 10-30 పంచరత్నగానం

సా. 02-30 భక్తి సంగీత విభావరి (సంగీత కళ, హైదరాబాద్)

సా. 04-00 భక్తి సంగీత విభావరి (పవన్‌కుమార్, సిద్దిపేట)

సా. 5-00 శాస్త్రీయ సంగీత కచేరి (డి.వర్ధిని హైదరాబాద్)

సా. 6-30 భక్తి సంగీత విభావరి (శ్రీజ్ఞానసరస్వతి సంగీత నృత్య కళాశాల)

రా. 7-30 కూచిపూడి నృత్యం (రమణి సిద్ధి బృందం)

రా. 8-30 కూచిపూడి నృత్యం (మద్దాల ఉషాగాయత్రి బృందం)

రా. 9-30 కూచిపూడి నృత్యం (త్యాగరాజ సంగీత నృత్య కళాశాల)

రా. 10-30 పాదుకా పట్టాభిషేకం నాటకం

ముస్తాబైన రాజన్న క్షేత్రం

దక్షిణ కాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం శ్రీత్యాగరాజస్వామిరి ఆరాధనోత్సవాలకు ముస్తాబైంది. ఉత్సవాల సందర్భంగా రాజగోపురాన్ని, ప్రాకారాన్ని, ఆలయ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఉత్సవాల వేదికను రూపొందించారు. ఈ మేరకు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ అధికారులతో కలిసి శుక్రవారం నాడు ఏర్పాట్లు పరిశీలించారు.



ముస్తాబైన వేదిక

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడాసమాఖ్య అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జి ల్లా జట్లను జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆర్ నర్సయ్య ప్రకటించారు. ఎంపికైన జిల్లా జట్లు జనగాంలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని కార్యదర్శి సూచించారు.

బాలుర విభాగంలో కె అజయ్, సీహెచ్ శివశంకర్, వి ఉదయ్(రామడుగు), బి అజయ్, ఎం వెంకటేశ్(దుర్శేడ్), కె ప్రవీణ్, కె నితిన్, ఇ శివకుమార్, అనిల్(పెద్దపల్లి), బి అంజయ్, వి మహేశ్, ఎన్ అంజి, తిరుపతి(జగిత్యాల), జి సుశాంత్, ఎ భువాన్(సిరిసిల్ల), ఎన్ చక్రి(కరీంనగర్) ఎంపికయ్యారు.

బాలికల విభాగంలో... పి జ్యోతి, ఎం అపర్ణ(దుర్శేడ్), అఖిల, సనా, నాగలక్ష్మి, బి శ్రీజ, కె లావణ్య, మానస(గుల్లకోట), జి అభినయ, జి ప్రత్యూష, ఎన్ లిఖిత, శిరీష(రుద్రారం), పి కావ్య(సిరిసిల్ల), మైథిలి(సిరిసిల్ల) ఆకాంక్ష, వై అనూష(పెద్దపల్లి) ఎంపికయ్యారు.

బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడిగా రాజేశ్వర శర్మ

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడిగా చెరుకు రాజేశ్వరశర్మను నియమిస్తూ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. 2 సంవత్సరాల వరకు వర్తిస్తుందని త్వరలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పలువురు అర్చకులు, ఉద్యోగులు రాజేశ్వరశర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

అర్చకులకు ఆన్‌లైన్ ద్వారా వేతనాలు

» అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేంద్రశర్మ

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల అర్చకులకు ఆన్‌లైన్ ద్వారానే వేతనాలు అందుతాయని ఈ పద్ధతిని విడతల వారీగా అమలు చేయడానికి సీఎం కేసీఆర్ సంసిద్ధత వ్యక్తం చేశారని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. శుక్రవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాససుదర్శన్ అధ్యక్షతన జరిగిన అర్చక సమాఖ్య 2018 డైరీ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేతనాల సవరణ చట్టం 2015 పీఆర్‌సీ ప్రకారం వేతనాల జీవోను సెప్టెంబర్ 17న సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో విడుదల చేశారన్నారు. దీనికి 115 కోట్లు విడుదల చేయగా డిసెంబర్ 1 నుంచి వేతనాలు అందించాడానికి దేవాదాయ శాఖా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తొలి విడతగా 100 కోట్లు విడుదల చేస్తూ 800 మందికి ఆన్‌లైన్ ద్వారా వేతనాలు అందించారని పేర్కొన్నారు. సీఎం తెలంగాణలో ఉన్న 12265 దేవాలయాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని అందుకే వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించారని తెలిపారు. అర్చకుల సంక్షేమానికి మరో 100 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. జీవో నంబర్ 577, సెక్షన్ 65ఏ ప్రకారం 6ఏ, బీ, సీ ఆలయాల అర్చకులకు, ఉద్యోగులకు ఆన్‌లైన్ ద్వారా వేతనాలు అందుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. సీఎం గ్రామీణ ప్రాంతాల్లో 1800 ఆలయాలకు ఈ స్కీం వర్తింపజేయగా మరో 3 వేల దేవాలయాలకు ఈ పథకం కేటాయించారన్నారు. దేవాలయాల ఎంపిక దేవాదాయ శాఖకు కేటాయించిందని ఆ పథకంలో పని చేయడానికి అర్హులైన అర్చకులు కోడ్ ఆఫ్ కండక్ట్ జట్టు, బొట్టు కట్టుతో వ్యవహరించాలన్నారు. దూప, దీప, నైవేద్యా అర్చకుల కోసం 50 కోట్లు కేటాయించారని కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు 400 కేటాయించారని ఆగమానుసారంగా పూజలు నిర్వహించేవారు మాత్రమే అర్హులని తెలిపారు. అంతకు ముందు డైరీని ఆవిష్కరించి అన్ని మండలాల, జిల్లాల బాధ్యులకు అందజేశారు.



డైరీని ఆవిష్కరిస్తున్న గంగు ఉపేంద్రశర్మ

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు కొండపాక సత్యనారాయణాచార్యులు, ఏటూరి ఆంజనేయాచారి, ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు చెరుకు రాజేశ్ శర్మ, డింగరి శ్రీనివాసాచార్యులు, శ్యాంసుందర్, రవీంద్రశర్మ, జనార్దన్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.




మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమిలావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ




లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green




x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ______
2. IRF ______
3. RICME ______
4. MMCOISIONRE ______
5. SPINEORCT ______


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

సీసీ కెమెరాల ద్వారా భద్రత

‘నేను సైతం’లో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీ కమలాసన్‌రెడ్డి పిలుపు

గంగాధర, జనవరి 5: సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతా వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి అన్నారు. గంగాధర ఎస్సై స్వరూప్ రాజ్, పోలీస్‌శాఖ పక్షాన శుక్రవారం ఏర్పాటు చేసిన ‘నేను సైతం’ ర్యాలీ, ప్రజలు, విద్యార్థులకు అవగాహన సదస్సులో సీపీ కమలాసన్‌రెడ్డి మాట్లాడారు. పోలీస్‌శాఖ చేపట్టిన ’నేను సైతం‘లో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీ కమలాసన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కరీంనగర్ కమిషనరేట్‌ను సేఫ్ కమిషనరేట్‌గా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. గంగాధర మండలంలోని విద్యార్థుల కోసం కెరియర్ కౌన్సెలింగ్‌ను అందించడానికి పోలీస్‌శాఖ పక్షాన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహి స్తామని సీపీ వెల్లడించారు. గర్శకుర్తి, ఉప్పరమల్యాల,గంగాధరతోపాటు పలు గ్రామాల ప్రజలు నేను సైతం కార్యక్రమానికి చెక్కులను అందించారు. కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ ఉషారాణి, చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై స్వరూప్ రాజ్, గంగాధర సర్పంచ్ వైద రామానుజం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





జెండాను ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీ

భక్తిశ్రద్ధలతో సంకట హర చతుర్థి

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: కరీంనగర్‌లోని పలు ఆలయాల్లో శుక్రవారం భక్తులు సంకట హర చతుర్థి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రకాశంగంజ్‌లోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అభిషేక అర్చనలు జరిగాయి. అశోక్‌నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో భక్తులు అభిషేక అర్చనల్లో పాల్గొన్నారు. కోతిరాంపూర్ గిద్దెపెరుమాళ్ళ దేవాలయంలో స్వామికి పలరస పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. పాతబజార్ శివాలయంలో కమాన్‌రోడ్ రామేశ్వరాలయంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భగత్‌నగర్ అంజనాద్రి గుట్ట ఉపాలయం గణపతి దేవాలయంలో పంచామృత అభిషేకాలు, విశేషాలంకారం చేశారు.



హారతి ఇస్తున్న అర్చకుడు